కర్నూలు | నంద్యాల
వార్త
10 నవంబరు, 2023 శుక్రవారం పేజీలు 4

## త్రిబుల్ ఐటి డిఎం భవనానికి

# మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు

**కర్నూలు అర్బన్, నవంబరు 9, ప్రభాతవార్త:** జగన్నాథ గట్టుపై ఉన్న త్రిబుల్ ఐటి సంస్థకు అవసరమైన మౌలిక సదుపాయాల కల్పనకు చర్యలు తీసుకోవాలని సమీక్ష సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టరు డా.జి సృజన సంబంధిత అధికారులను అదేశించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ ప్రధాన రహదారి నుండి త్రిబుల్ ఐటి డిఎం సంస్థ వరకు నిర్మిస్తున్న రోడ్డును డిసెంబరు 15 లోపు పూర్తిచేసేలా చర్యలు తీసుకోవాలని పంచాయితీరాజ్‌శాఖ అధికారులను అదేశించారు. అలాగే సంస్థకు అవసరమైన తాగునీటి సంబంధించి శాశ్వతమైన నీటి సరఫరా ఏర్పాటు చేసేంతవరకు తాత్కాలికంగా పక్కనే ఉన్న ప్రభుత్వ భూమిలో బోర్‌వెల్స్ తవ్వించాలని అందుకు అవసరమైన అనుమతులను తాము మంజూరు చేస్తామని తెలిపారు. అదేవిధంగా కళాశాల మీదుగా వెళ్లె హెచ్‌టి విద్యుత్ లైన్లు మార్చేందుకు చర్యలు తీసుకుంటామన్నారు. కళాశాల ప్రహారీగోడ నిర్మాణానికి సంబంధించి ఆర్‌అండ్‌బి ప్రిన్సిపల్ సెక్రెటరీతో ఫోన్‌లో మాట్లాడారు. ఈఅంశంపై ఉన్నతాధికారులతో చర్చించి అప్రోచ్ రోడ్డు వెంట వీధిలైట్ల ఏర్పాటుకు కూడ ప్రతిపాదనలు పంపడం జరిగిందని అధికారులు



కలెక్టరుకు వివరించారు. సమీక్ష సమావేశంలో జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్యా, డిఆర్వో కె మదుసూధన్‌రావు, త్రిబుల్ ఐటి డిఎం డైరెక్టరు సోమయాజులు, రిజిస్ట్రార్ గురుమూర్తి అన్నిశాఖల అధికారులు పాల్గొన్నారు.

## అకాలవర్షం రైతన్నలకు

# అపారనష్టం

**బండిఆత్మకూరు, నవంబరు 9, ప్రభాతవార్త:** మండలంలోని బుధవారం కురిసిన వర్షానికి మండలంలో వందలాది ఎకరాల వరి పంట నేలకొరిగిన సంఘటన బుధవారం రాత్రి చోటుచేసుకుంది. రైతన్నల గంపేడాశతో వ్యవసాయం చేస్తుంటే వరుణదేవుడు రాత్రి అల్లకల్లోం చేశాడు. చేతికి వచ్చిన పంట నేలవాలడంతో రైతులు లబోదిబోమంటున్నారు. మండలంలోని సంతజూటూరు,బండిఆత్మ కూరు, రామాపురం, శింగవరం, ఈర్నపాడు, పార న్నపల్లె గ్రామాల్లో వందలాది ఎకరాలు కోత దశలో వరిపంట నేలవాలి నీటమునగడంతో రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది.అప్పులు చేసి రైతులు ఒక ఎకరాకు రూ.30 వేల నుండి రూ. 40 వేలు ఖర్చుచేయగా కోత దశలో ఉన్న పంట చేతికివచ్చే సమయంలో ఒక్కసారిగా ఇలా భయంకరమైన ఈదురుగాలలు, వర్షంతో నష్టం జరగడంతో రైతులు కన్నీరుమున్నీరయ్యారు. జిల్లా వ్యవసాయ అధికారులు మండలంలో వరిపంట నష్టాన్ని అంచనా వేసి రైతులను ఆదుకోవాలని తెలిపారు.





- నెలకొరిగిన మిరప, చెరకు పంటలు
- పనికిరాకుండా పోయిన పత్తిపంట
- అడ్రస్‌లేని ఉద్యానశాఖ అధికారులు
- ప్రభుత్వం ఆదుకోవాలంటున్న రైతులు

**మంత్రాలయం, నవంబర్ 9, ప్రభాతవార్త :** మంత్రాలయం మండలంలో బుధవారం రాత్రి గాలివాన బీభత స్రం సృష్టించింది.సుమారు గంటన్నర పాటు ఉరుములు మెరుపులతో పాటు గాలితో కురిసిన భారీ గాలివానకు వివిధ రకాల ప ంటలు నెలకొరిగాయి.తద్వారా రైతులు తీవ్రంగా నష్టపోయారు.నష్టపోయిన పంటలను పరిశీలించాలి స్రన ఉద్యానశాఖ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు.వివరాల మేరకు మండలంలోని మాధవరం,రాంపురం,కాచాపురం,ఖగ్గల్లు, మాలపల్లి, రచ్చుమర్రి,పరమాన్‌దొడ్డి,వగరూరు,వి.తిమ్మాపురం,బూదూరు,సూగూరు,చిలకలడోణ,కల్లుదేవకుంట,చెట్నహళ్ళి,మంత్రాలయం తదితర గ్రామాల్లో ఈ భారీవర ్షం కురిసింది.మండలంలో 71 మి.మీ వర ్షం కురిసినట్లు అధికారులు గుర్తించారు.ఈ భారీ వర్ా ్షనికి మండలంలోని వాగులు,వంకలు పొంగిపొర్లాయి.రైతులు సాగుచేసిన పంటపొలాల్లో వర్షపు నీరు.నిలిచాయి. ముఖ్య ంగా మండలంలోని వివిధ గ్రామాల్లో కురిసిన ఈ భారీ వరా ్షనికి పంటలు నెలకొరిగాయి.మిరప,పత్తి,చెరకు,వరి తదితర పంటలు వందల ఎకారాల్లో నెలకొరిగి రైతులకు తీవ్రనష్టం వాటిల్లింది.పత్తిపొలాల్లో మోకాళ్ళలోతు వర ్షపు నీరు నిలిచింది. రూ.లక్షల పెట్టుబడి పెట్టడంతో రైతులు తీవ్ర ఆవేదన చెందుతున్నారు.ఈ వరా ్షనికి మిరప ,చెరకు పంటలు పూర్తిగా నష్టపోవడంతో రైతులవద్ద వివరాలు సేకరించాలి స్రన ఉద్యానశాఖ అధికారులు అడ్రస్ లేకుండా పోయారు.నెలకొరిగిన పంటలను కనీసం పరిశీలనకు కూడా అధికారులు రాలేదని ఆయా గ్రామాల రైతులు వాపోయారు.ఈ సంవత్సరం పత్తిపంట ఆశాజనకంగా లేకపోవడంతో ఉన్న కనీస పత్తిసైతం అ వరా ్షనికి పనికిరాకుండా పోయింది.ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి రైతుల పంటలను పరిశీలించి పంటలు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని ఆయా గ్రామాల రైతులు కోరుతున్నారు.

## మండలంలో...

# గాలివాన బీభత్సం

## రెడ్‌క్రాస్ సొసైటికి తమ అండదండలు

# ఎల్లప్పుడు ఉంటాయి

### - జిల్లా కలెక్టరు, ఎమ్మెల్యే శిల్పా రవి



2లో

**నంద్యాల హాస్పటల్, నవంబరు 9, ప్రభాతవార్త:** రెడ్‌క్రాస్ సొసైటికి తమ తమ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని నంద్యాల ఎమ్మెల్యే శిల్పా రవిచం ద్రకిశోర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం రెడ్‌క్రాస్ సొసైటి నంద్యాల జిల్లా కార్యాలయ సేవా కేంద్ర ప్రారంభోత స్రవంలో జిల్లా కలెక్టరు, సొసైటి అధ్యక్షులు డా.మనజీర్ జిలాని సమూన్, ఎమ్మెల్యే శిల్పా రవి చంద్రకిశోర్‌రెడ్డిలు ప్రారంభించారు. కార్యక్రమంలో జిల్లా రెవిన్యూ అధికారి బి పుల ్లయ్య, అడిషనల్ ఎస్పీ వెంకటరాముడు, మున్సిపల్ చైర్మన్ షెక్ మాబున్నిసా, జిల్లా కో-ఆర్డినేటర్ జఫ్రుల్లా, కర్నూలు రెడ్‌క్రాస్ చైర్మన్ డా.కేజి గోవిందరెడి ్డ, మాజీ చైర ్మన్ శ్రీనివాసులు, నంద్యాల జిల్లా చైర్మన్ దస్తగిరి పర్ల, జిల్లా కో-అపరేటివ్ అధికారి వెంకటసుబ్బయ్య, వైస్ చైర్మన్ మారుతి కుమార్, కోశాధికారి నాగేశ్వర్‌రావు, కమిటీ సభ్యులు ఉస్మాన్‌బాష, మద్దిలేటి,నాగేషయ్య, చైతన్యకుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా ఎమ్మెల్యే శిల్పారవి మాట్లాడుతూ రెడ్‌క్రాస్ సొసైటికి తమ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయని రెడ్‌క్రాస్ వారికి బ్లడ్‌బ్యాంకు ఏర్పాటులో తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు. రెడ్‌క్రాస్ సంస్థ అందరికి అందుబాటులో ఉండే ఉద్దేశ్యంతో కార్యాలయం ఏర్పాటు చేయడం జరిగిందనా ్నరు.

# గ్రామ స్వరాజ్యమే జగనన్నకే సాధ్యం



**చాగలమర్రి,నవంబర్9,ప్రభాతవార్త:**
రా ష్ట్రంలో జాతిపిత మహాత్మా గాంధీ కలలు కన్న గ్రామస్వరాజ్యం తెచ్చిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే సాధ్యమైందని ఆళ్లగడ్డ ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.గురువారం మండలంలోని చిన్నవంగలి గ్రామంలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి వచ్చిన ఎమ్మెల్యేకు గ్రామ సర్పంచ్ మౌలిబాషా,ఎంపిటిసి లక్ష్మిరెడ్డి,మాజీ ఎంపిటిసి రామగురివిరెడ్డి,జిల్లా జేసీఎస్ కోఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,నాయకులు,కార్యకర్తలు ఘనంగా స్వాగతం పలికారు.అనంతరం ఆయన ఇంటింటికి వెళ్లి ప్రజా సంక్షేమ పథకాలు ప్రజలకు వివరిస్తూ వారి నుండి సమస ్యలను అడిగి తెలుసుకున్నారు.వాటిని వెంటనే పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు ఎంపిటిసి పత్తినారాయణ,మల్లేశ్వరరెడ్డి,రామకృష్ణారెడ్డి,రవిశంకర్‌రెడ్డి,వెంకట్రామిరెడ్డి,వెంకటేశ్వం రెడ్డి,పాములేటి,బయ్యన్న,ఎంపిడివో మహబూబ్ దౌలా,తహసీల్దార్ సుభద్రమ్మ,ఏఈలు కొండారెడ్డి,జగ్గయ్య,షాజహాన్,షఫివుల్లా,ఏవో రంగనేతాజీ,ఏపీవో నిర్మల,పంచాయతీ కార్యదర్శి వెంకటేశ్వర్లు,సచివాలయ సిబ్బంది,వలంటీర్లు,నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# కరువుతో వలసబాట..!

### :- ఖాళీ అవుతున్న గ్రామాలు..



**దేవనకొండ,నవంబరు 9,ప్రభాతవార్త :** ఈ ఏడాది తీవ్ర వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో రైతులు,వ్యవసాయ కూలీలు వలసబాట పట్టారు. మండలంలో అత్యధికంగా ప్రజలు వ్యవసాయంపైనే ఆధారపడి జీవనం కొనసాగిస్తున్నారు. గురువారం గుడిమిరాళ్ల,పాలకుర్తి,దేవనకొండ గ్రామాలకు చెందిన 80కుటుంబాలు తెలంగాణ ప్రాంతానికి పత్తితీతకు వలస వెళ్లారు. దీంతో గ్రామాలు ఖాళీ అవుతున్నాయి. మండలంలో పత్తి,వేరుశనగ,ఆముదం,టమోటా తదితర పంటలు అత్యధిక విస్తీర్ణంలో సాగు చేశారు. అయితే వర్షాలు కురవకపోవడంతో పంటలు దెబ్బతిని దిగబడులు లేక తీవ్రంగా నష్టపోయారు. పంట దిగుబడులకు పెట్టిన పెట్టుబడులు సైతం రాక తీవ్రంగా నష్టపోయారు. వ్యవసాయ పనులు ముగిసిపోవడంతో పంటల పెట్టుబడులు రాకపోవడంతో రైతులు,వ్యవసాయ కూలీలు గుంటూరు,తెలంగాణ,బెంగళూరు వంటి ప్రాంతాలకు వలస వెళుతున్నారు. పాఠశాలల్లో చదువుకునే పిల్లలను సైతం తమ వెంట తీసుకుని పనులకు వెళుతున్నారు. ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఉపాధి హామీ పథకం పనులు గ్రామాల్లో వేగవంతం చేసి వలసలు నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉందని స్థానికులు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

# రోడ్డు ప్రమాదంలో ఇరువురు మృతి

**మిడుతూరు, నవంబర్09, ప్రభాతవార్త;** గార్గేయపురం గ్రామం వద్ద గురువారం సాయంత్రం జరిగిన రోడ్డు ప్రమాదంలో దేవనూరు గ్రామానికి చెందిన బోయ రామగురుడు కుమారుడు వెంకటకృష్ణ(40), బోయ శివశంకర్‌నాయుడు కుమారుడు సుదర్శన్‌నాయుడు(28) అనే ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే మృతిచెందారు. మిడుతూరు మండలం దేవనూరు గ్రామానికి చెందిన మృతులు కర్నూలు వైపు ద్విచక్ర వామనంపై వెళ్తూ గార్గేయపురం గ్రామం చర్చి వద్ద స్పీడు బ్రేకర్ దాటుతుండగా అదే సమయంలో ఎదురుగా వస్తున్న లారీ కూడా స్పీడు బ్రేకర్ దాటుతున్న సమయంలో ఈ ప్రమాదం చోటు చేసుకుంది. ఈ ప్రమాదంలో ఇరువురు అక్కడికక్కడే మృతిచెందారు. మృతుడు వెంకటకృష్ణకు భార్య, ఇద్దరు సంతానం ఉండగా, సుదర్శన్‌నాయుడికి ఇంకా వివాహం కాలేదని తెలిసింది. ఈ ప్రమాద సంఘటనతో గ్రామంలో విషాధఛాయలు అలుముకున్నాయి.





## మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టె కళల కలలను

# కళాకారులను ప్రోత్సహించేందుకు కృషిచేస్తా

### - రాజ్యసభ మాజీ సభ్యులు టీజి వెంకటేష్

**కర్నూలు విద్య, నవంబరు 9, ప్రభాతవార్త:** మన సంస్కృతి సాంప్రదాయాలకు అద్దం పట్టె కళలను కళాకారులను ప్రోత్సహించేందుకు నిరంతరం సహకారం అందిస్తానని రాజ్యసభ మాజీ సభ్యులు టీజి వెంకటేష్ అన్నారు నగరంలోని కిడ్స్ వరల్డ్ నందు నూతనంగా ఏర్పాటుచేసిన టీజివి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ మాజీ ఎంపీ ముఖ్య అతిథిగా హాజరయి ప్రారంభించారు. కార్యక్రమంలో టీజివి ఫైనాన్స్ అకాడమి వ్యవస్థాపక అధ్యక్షులు భార్గవ్‌కు మార్‌తో పాటు శ్రీనివాసులు రజనీ, కల్కూరు తదితరులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా మాజీ ఎంపీ టీజి మాట్లాడుతూ టీజివి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ ద్వారా చిన్నారులకు డ్యాన్స్‌లో శిక్షణ ఇచ్చి వారిని అంతర్జాతీయ స్థాయిలో ప్రదర్శనలు ఇచ్చేలా భార్గవ్ కుమార్ అధ్వర ్యంలో కార్యక్రమాలు నిర్వహిస్తామని వివరించారు. కర్నూలు నగరంలో కళలను కళాకారులను



ప్రోత్సహించేందుకు టిజివి కళాక్షేత్రంలో రాయలసీమ కల్చరల్ అకాడమీ ఏర్పాటు చేశామన్నారు. ఈసందర ్భంగా టిజివి ఫైన్ ఆర్ట్స్ అకాడమీ అధ్యక్షులు భార్గవ్‌కుమార్ మాట్లాడుతూ తమకు సంపూర్ణ సహకారం అందిస్తున్న రాజ్యసభ మాజీ సభ్యులు టిజి వెంకటేష్‌కు ధన ్యవాదాలు తెలిపారు. ఆయన సహకారంతో కర్నూలు నగరంలోని చిన్నారులకు డ్యాన్స్‌లో శిక్షణ ఇవ్వడంతో వారిని జాతీయ, అంతర్జాతీయస్థా యి వేదికలపై ప్రదర్శనలు ఇప్పించేందుకు కృషిచేస్తానని వివరించారు. కర్నూలు నగరంలో రాజకీయ కులమతాలకు అతీతంగా సేవా కార్యక్రమాలు చేపట్టిన ఘనత టీజి వెంకటేష్‌కే దక్కిందని ఆయన

# స్టాండింగు క్రాపుకు నీరు ఇవ్వండి - కలెక్టరు



**నంద్యాల, నవంబరు 9,ప్రభాతవార్తప్రతినిధి** రైతులు వేసుకున్న పంటలు ఎండి పోకుండా నీటి వనరుల లభ్యతను బట్టి స్టాండింగు క్రాఫ్‌కు నీరు ఇచ్చేందుకు వ్యవసాయశాఖ ఇరిగేషన్ అధికారులు సంయుక్తముగా పకడ్బందీగా ప్రణాళిక రూపొందించి అ మేరకు అమలు చేయాలని జిల్లా కలెక్టరు మనజీర జిలానీసామూన్ అదికారులకు అదేశాలు జారీ చేశారు. గురువారము విజయవాడ ఎపి సచివాలయంలోని సిఎస్ కాన్ఫరెన్సు హాల్ నుంచి రెవెన్యు రీ సర్వే,ఎంపిఎఫ్సి గోడౌన్‌కు భూమి కేటాయింపు,వ్యవసాయం,పశుసంవర్ధక ,డైయిరీ డెవలప్‌మెంటు హౌసింగ్ ,ఇంటి పట్టాలు, ఇళ్ల నిర్మాణము,పిఅర్,అర్టీ ప్రాదాన్యత భవనాలు, ఉపాది హామీ,వేజ్‌జనరేషన్ ,స్వామిత్ర తదితర అంశాలపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్సు ద్వారా రాష్ట్ర ప్రభుత్వ ప్రదాన కార్యదర్శి డాకట్రు కెఎస్ జవహర్‌రెడ్డిసమీక్ష నిర్వహించారు.దీనిని కలెక్టరేట్‌లో వీడిఓ కాన్ఫరెన ్స హాలునుండి కలెక్టరుతో పాటు ఇతర అదికారులు తిలకించారు. అనంతరము కలెక్టరు మాట్లాడుతూ ఖరీప్ సీజన్‌లో రైతులు వేసుకున్న పంటలు ఎండి పోకుండా సాగునీటిని అందించేందుకు వ్యవసాయ, ఇరిగేషన్ అదికారులు పట్టిష్ట ప్రణాళిక రూపొందించి అ మేరకు చర్యలు తీసుకుకోవాలని అదేశించారు.రబీ సీజన్‌లో రైతులకు అవసరమైన నాన్యమైన విత్తనాలు.,ఎరువులు సిద ్ధంగా వుంచుకుని రైతు భరోసా కేంద్రాల ద్వారా పంపినీ చేయాలని వ్యవసాయ అదికారులకు అదేశాలు జారీ చేశారు. జిల్లాలో మూడో విడత కింద 150గ్రామాలో చేపట్టిన రీ సర్వే పనులు ప్రభుత్వంనిర్దేశించిన గడువు డిసెంబరు 31నాటికి పూర్తి చేసేలా చర్యలు తీసుకోవాలని రెవెన్యు అదికారులకు అదేశాలు జారీ చేశారు.రీ సర్వే ప్రక్రియ పారదర్శకంగా చేపట్టి పూర్తి చేయాలన్వారు. గ్రామాలల్లో డ్రోన్ ఫ్లై ఓఅర్ఐ,బౌండరీ కన్ఫర్మేషన్,గ్రౌండు వాల్యుయేషన్ సెక్షన్ 13 నోటిఫికేషన్ తదితరాలల్లో వారం వారం ప్రగతి సాదించాలన్నారు. రీ సర్వే పూర్తి అయిన గ్రామాల్లో స్టోన్ ప్లాంటేషన్ ప్రక్రియను కూడా వేగంగా పూర్తి చేయాలన్నారు.జనవరి 31 నాటికి రీ సర్వే జరిపిన అన్ని గ్రామల్లో హద్దురాళ్ల పాతే ప్రక్రియ పూర్తి కావాలని కలెక్టరు అదేశించారు. జగనన్న లెఔట్‌ల కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు అదిక ప్రాధాన్యత ఇవ్వడంతో పాటు పెండింగులో ఉన్న గృహ నిర్మాణాల పనులను వెంటనే పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని కలెక్టరు సంబందిత అదికారులకు అదేశాలు జారీ చేశారు.పంచాయితీరాజ్ మరియు ఉపాది హామీ పథకాల కిందచేపట్టిన నిర్మాణ పనులు కూడా నిర్దేశిత గడువులోగా పూర్తి కావాలని పంచాయితీరాజ్ ఇంజనీర్లకు అదేశాలు జారీ చేశారు.ఈకార్యక్రమంలో వ్యవసాయ శాఖ జెడిఎ మోహన్‌రావు, పంచాయితీరాజ్ ఎస్‌ఈ రామ్మోహన్ డ్రామా పిడి రామచంద్రారెడ్డి వివిద శాఖల అదికారులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాల అమలు వైకాపాకే సాధ్యం



**పాములపాడురూరల్, నవంబరు9,ప్రభాతవార్త :** రాష్ట్రం ఆర్థికంగావెనుకబడి ఉన్నా పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ వినూత్నరీతిలో సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు ఎంఎల్‌ఏ తొగూరు ఆర్థర్ తెలిపారు.మండల పరిధిలో భానకచర్ల గ్రామంలో పల్లెకు పోదాం కార్యక్రమంలో ఎంఎల్‌ఏ పాల్గొని ప్రసంగించారు.ఎంఎల్‌ఏ మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత గ్రామసచివాలయాల ద్వారా ప్రజలకు సుపరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్‌రెడ్డి విద్యకు వైద్యానికి, గ్రామాల్లో మౌళిక వసతుల కల్పనకు అధిక ప్రాధన్యత కల్పించి ప్రజలకు సుపరిపాలన అందిస్నుట్లు తెలిపారు.కార్యక్రమంలో తహసిల్ధార్ రత్నరాధిక,ఎంపిడివో గోపికృష్ణ,ఈవో ఆర్డీ భాస్కర్ నాయుడు, వడ్డెర కార్పోరేషన్ డైరక్టర్ రామసుబ్బయ్య,వైస్ ఎంపిపి బండ్లమూరి వెంకటేశ్వర్లు,కో-ప్టెడ్ మెంబరు ముర్తుజావలి,వైకాపా నాయకులు మురహరి రాజన్న,శెట్టి,శివలిగం,రాములమ్మ, షేక్‌షావలి,గ్రంధీ పీరయ్య,ఓబుల్‌రెడ్డి,స్వామిదాను,గంటా రమేష్,ఎంపిటిసి బషీర్ తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధి పై టీడీపీకి శ్వేతపత్రం ఇచ్చేంత దమ్ముందా - ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి



**చాగలమర్రి,నవంబర్9,ప్రభాతవార్త:** గత తెలుగుదేశం ప్రభుత్వంలో ఐదేళ్లు జరిగిన అభివృద్ధి పై శ్వేతపత్రం విడుదల చేసే దమ్ము,ధైర్యం టీడీపీకి ఉందా అని ఆళ్లగడ్డ శాసనసభ్యులు గంగుల బిజేంద్రారెడ్డి పేర్కొన్నారు.గురువారం చాగలమర్రిలోని పాత గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ఉన్న 1వ సచివాలయంలో గ్రామ సర్పంచ్ తులశమ్మ అధ్యక్షతన వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు.అలాగే ఇటీవల మృతి చెందిన గ్రామ పంచాయతీ ఇన్‌చార్జ్ కార్యనిర్వహణాధికారి,మండల విస్తరణాధికారి సుదర్శన్‌రావు చిత్రపటానికి పూలమాలలువేసి నివాళులర్పించారు.అనంతరం ఏర్పాటుచేసిన జగనే ఎందుకు రాష్ట్రానికి మళ్లీ కావాలనే కార్యక్రమాన్ని ఉద్దేశించి సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లు,సచివాలయ సిబ్బందితో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 2014 ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ మేనిఫెస్టో ప్రవేశపెట్టిన ఏ ఒక్క హామీని కూడా అమలుచేయలేని పరిస్థితిలో ఆ ప్రభుత్వం నడిచిందన్నారు.600 హామీలు ఇచ్చి ఏ ఒక్క హామీని కూడా సక్రమంగా అమలు చేయలేక గొప్పలు చెప్పుకుంటూ ప్రజలను,రైతులను మభ్యపెట్టారన్నారు. మా ప్రభుత్వాన్ని విమరి ్శస్తున్న తెలుగుదేశం పార్టీ నాయకులు వారి ప్రభుత్వంలో ఏమి చేశారో తెలుసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా జేసీఎస్ కో ఆర్డినేటర్ షేక్ బాబులాల్,మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి,ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్,మండల జేసీఎస్ కన్వీనర్ వెంకట్రామిరెడ్డి, మండల ఉపాధ ్యక్షులు మహమ్మద్ రఫి,చక్రంబీడీ అధినేత ముల్లా షబ్బీర్,మండల కోఆప్షన్ సభ్యులు ఇబ్రహీం,వైసీపీ నాయకులు షబ్బీర్,ఐడియా బాబు, నాగేంద్రకుమార్,గణేష్‌రెడ్డి,వెంకటరమణ,నాయకులు,కార్యకర్తలు,ఎంపిడివో మహబూబ్ దౌలా,తహసీల్దార్ సుభద్రమ్మ,ఎంఈవో అనురాధ,ఏఈలు కొండారెడ్డి,జగ ్గయ్య,షఫివుల్లా,షాజహాన్,ఏవో తదితరులు పాల్గొన్నారు.

## 30గంటల నిరవధిక దీక్ష విరమణ

**దేవనకొండ,నవంబరు 9,ప్రభాతవార్త :** హంద్రీనీవాకు గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి కోటకొండ,మాచాపురం గ్రామాల వరకు సాగునీరు ఇవ్వాలని అలాగే మండలంలోని చెరువులన్నింటికి హంద్రీనీవా ద్వారా నీరు నింపాలని డిమాండ్ చేస్తు ఏపి రైతు,వ్యవసాయ కార్మిక సంఘాల ఆధ్వర్యంలో చేపట్టిన 30గంటల నిరవధిక దీక్ష అధికారులు,ప్రజా ప్రతినిధుల హామీతో గురువారం విరమించారు. నిరవధిక దీక్షకు మద్దతుగా తెదేపా ఆలూరు నియోజకవర్గ ఇంచార్జ్ కోట్ల సుజాతమ్మ,సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్,వ్యకాస జిల్లా ప్రధాన కార్యదర్శి నారాయణ,రైతుసంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశులు,వ్యకాస జిల్లా అధ్యక్షులు వీరేశఖర్,ఎంపిటిసి సభ్యులు విజయ భాస్కర్‌గౌడ్,సర్పంచ్ భాస్కర్,ఎంపిటిసి తపాల శ్రీనివాసులు పాల్గొని సంఘీభావం ప్రకటించి మాట్లాడారు. దేవనకొండ మండలం తీవ్ర కరువు ప్రాంతమని కరువు పరిష్కారంగా హంద్రీనీవా వచ్చిందని 46వేల ఎకరాలకు సాగునీరు ఇవ్వాల్సి ఉండగా ఇప్పటికీ నిర్ధష్టంగా ప్రభుత్వం సాగునీరు ఇవ్వలేకపోతుందని పంటకాలువలు తవ్వలేని దుస్థితిలో ప్రభుత్వం ఉందని విమర్శించారు. అనేక గ్రామాలకు ఉపయోగకరంగా ఉండే గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేసి దాదాపు 10,12గ్రామాలకు సాగునీరు ఇచ్చే అవకాశం ఉన్నా పాలకులు నిర్లక్ష్యం మూలంగా ప్రజలు నష్టపోతున్నారని పేర్కొన్నారు. కరువు ప్రకటిస్తున్న రైతులకు నిర్దిష్టంగా ఆదుకునే చర్యలు లేవని పేర్కొన్నారు. ప్రతి ఎకరాలకు నీరు ఇచ్చే అవకాశం ఉందని అయితే సాగునీటిపై పాలకులకు ప్రభుత్వ అధికారులకు చిత్తశుద్ధి లేదని పేర్కొన్నారు. అలాగే మండలంలోని గుండ్లకొండ,బంటుపల్లి,బేతపల్లి,కోటకొండ తదితర గ్రామాల చెరువులకు హంద్రీనీవా ద్వారా నీటిని మళ్లించాలని డిమాండ్ చేశారు. సాగునీటి కోసం సిపిఎం పార్టీ ఆందోళనలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉండి ప్రత్యక్షంగా పాల్గొంటామని వారు పేర్కొన్నారు. ఎంపిపి భర్త లుముంబా,డిప్యూటీ తహాశీల్దార్ సుదర్శనం,హెచ్ఎంఎస్ అధికారులు హంద్రీనీవా నుండి గుండ్లకొండ దగ్గర స్లూయిజ్ ఏర్పాటు చేస్తామని హామీ ఇవ్వడంతో దీక్ష విరమింపచేశారు.

## విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి

**పెద్దకడబూరు,నవంబర్ 9,ప్రభాతవార్త:** ఎస్సి వర్గాకరణ సాధనే లక్ష్యంగా ఎంఆర్‌పిఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ ఆధ్వర్యంలో ఈ నెల 11న హైదరాబాద్‌లోని పరేడ్ గ్రౌండ్ మైదానంలో జరిగే మాదిగ విశ్వరూప మహాసభలో లక్షలాదిమంది పాల్గొని జయప్రదం చేయాలని ఎంఆర్‌పిఎస్ మ ండల అధ్యక్షులు యువరాజ్ మాదిగ,సతీష్ మాదిగలు పిలుపునిచ్చారు.గురువారం మండల కేంద్రమైన పెద్దకడబూరులో మహాసభ పోస్టర్లను విడుదల చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సి వర్గీకరణ సాధిస్తే మాదిగలకు అన్నిరంగాల్లో న్యాయం జరుగుతుందని ఇందుకు మాదిగలంతా ఐక్యం గా ఉద్యమించాలన్నారు.ఈ మహా సభలకు దేశప్రధాని మోదీ హాజరవుతారన్నారు.అన్ని గ్రామల నుండి మాదిగ సోదరులు వేలాదిమంది తరలిరావాలనికోరారు.

## ఘనంగా కామ్రేడ్ రామకొండ అశోక్ ప్రథమ వర్ధంతి వేడుక

**తుగ్గలి,నవంబరు 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని రామకొండ గ్రామంలో కామ్రేడ్ స్వర్గీయ కురువ అశోక్ ప్రథమ వర్ధంతి వేడుకను సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు పి రామచంద్రారెడ్డి,వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి నబీరసూల్,దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు గురుదాస్, మండల అధ్యక్షుడు సుల్తాన్,జిల్లా కార్యవర్గ సభ్యులు రోల్లపాడు వెంకటేష్‌ల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. అలాగే పెండేకల్ ఆర్ఎస్ రైల్వే బ్రిడ్జి వద్ద వారి కుటుంబ సభ్యులతో కలిసి స్థూప ఆవిష్కరణ చేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు మద్దిలేటి,మాబుపీరా,నాగరాజు,ఫోటో వెంకటేష్,సూరి,ఏఐవైఎఫ్ మండల సహాయ కార్యదర్శి చిరంజీవింతో పాటు పలువురు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## బాబు ష్యురిటి భవిష్యత్తుకు గ్యారెంటీ కరపత్రాలు పంపిణి

**నందవరం, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర భవిష్యత్తు బాగుపడాలంటే నారా చంద్రబాబునాయుడు ముఖ్యమంత్రిని చేయడమే మన ముందున్న లక్ష్యమని క్లస్టర్ ఇంచార్జీ కాసింవలి పేర్కొన్నారు. మాజీ ఎమ్మెల్యే డా.బివి జయనాగేశ్వర్‌రెడ్డి అదేశాల మేరకు నందవరం మండలంలో బాబు ష్యురిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమాన్ని పొనకలదిన్నె,సోమలగుడూరు, కనకవీడు, పేట, గురజాల, రాయచోటి, నాగదిన్నె, మిట్టసోమాపురం గ్రామాల్లో నిర్వహించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ పథకాల గురించి ప్రజలకు వివరించారు. ఈకార్యక్రమంలో టిడిపి మండల యూనిట్ ఇంచార్జీ శ్రీనివాస్‌రెడ్డి, ఈరన్నసార్, నదికైరవాడి వీరేష్, సోమన్న, మనెమ్‌సాబ్, తిమ్మప్ప, మునాఫ్, ఉరుకుంద, రవి, పరశురాముడు, పార్టీ నాయకులు రామకృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## జీడబ్ల్యుఎస్ఈఏ ఉమ్మడి కర్నూలు జిల్లా సర్వసభ్యసమావేశం

**కర్నూలు అర్బన్, నవంబరు 9, ప్రభాతవార్త:** టిజివి కళాక్షేత్రం నందు ఏపీజీఈఎఫ్ మరియు గ్రామ వార్డు సచివాలయం ఎంప్లాయిస్ అసోసియేషన్ ఉమ్మడి కర్నూలు జిల్లా సర్వసభ్య సమావేశంలో 11-11-2023 ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామని ఏపీజీఈఎఫ్ చైర్మన్ శ్రీ బి రఘుబాబు అధ్వర్యంలో జరుగును. ముఖ్య అతిధులుగా ఏపీజీఈఎఫ్ రాష్ట్ర చైర్మన్ కాకర్ల వెంకటరామిరెడ్డి, రాష్ట్ర సెక్రెటరీ గణేష్, ఆర్ పాల్, గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ రాష్ట్ర అసోసియేషన్ కార్యదర్శి అంకమ్మరావు, విశిష్ట అతిధులుగా ఎమ్మెల్యేలు కాటసాని రాంభూపాల్‌రెడ్డి, హాఫీజ్‌ఖాన్, సుధాకర్‌లు, నగర మేయర్ బి వై రామయ్య ఏపీజీఈఎఫ్ సిటి చైర్మన్ గోవిందస్వామి జిల్లా నాయకులు భాస్కర్‌రెడ్డి, యల్లా మద్దయ్యలు తెలిపారు ఈసందర్భంగా ఏపీజీఈఎఫ్ సిటి చైర్మన్ గోవిందు మాట్లాడుతూ జిల్లాలో వున్న గ్రామ వార్డు సచివాలయ ఎంప్లాయిస్ అన్నిశాఖల ఉద్యోగులు ఈకార్యక్రమం విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నారు.

## తలసేమియా రోగులకు సహాయం

**కర్నూలు మున్సిపల్, నవంబరు 9, ప్రభాతవార్త:** తలసేమియాతో బాధపడుతున్న రోగులకు తలసేమియా సికిల్‌సెల్ సొసైటి టిఎస్‌సిఎస్ వైద్యసహాయం చేరింది. రోగుల సంరక్షణ రక్తమార్పిడిపై తనవంతు కృషిచేసింది. కర్నూలులో 160 మంది రోగులకు సపోర్టుగా నిలిచింది. 156 రక్తమార్పిడిలను నిర్వహించింది. తలసేమియా సికిల్ డిజార్డర్స్‌తో బాధపడుతున్న వ్యక్తులు ఎదుర్కొంటున్న సవాళ్ళను పరిష్కరించడంలో ముందుంది. దీంతో పాటు సొసైటి రెండు రక్తదాన శిబిరాలు నిర్వహించింది. బ్రహ్మణకొట్కూరు, అనంతపురంలో 31 యూనిట్ల రక్తాన్ని సేకరించింది. ఇంకో శిబిరంలో 86 యూనిట్ల రక్తం వచ్చింది. ఈరకాన్ని ఉదారంగా దానం చేసింది. రక్తమార్పిడి కోసం తగినంత రక్తాన్ని సేకరించింది. తలసేమియా రోగులపట్ల సమాజం తాలూక నిబద్ధతను పునరుద్ధరిస్తుంది. తలసేమియా సికిల్‌సెల్ డిజార్డర్స్‌తో బాధపడుతున్న వారు ఎదుర్కొంటున్న సమస్యలను తగ్గించడంలో సహాయం చేయడానికి ముందుకు రావాలని సొసైటి అభ్యర్థించింది.

## ఏసీయూసీఏ యూత్ కమిటీ పట్టణ సెక్రటరీగా సుమంత్



**ఆదోనిటౌన్, నవంబర్09, ప్రభాతవార్త;** ఆదోని క్రిస్టియన్స్ యునైటెడ్ చర్చెస్ అసోసియేషన్ (ఏసీయూసీఏ) యూత్ కమిటీ ఆదోని పట్టణ సెక్రటరీగా యేసు క్రీస్తు ప్రార్థన మందిరం యూత్ సభ్యులు మాధవరం సుమంత్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఏసీయూసీఏ ఆదోని పట్టణ అధ్యక్షులు ఆనంద్‌రాజ్, కార్యదర్శి ఎజ్రా శ్రీధర్, ట్రెజరర్ థామస్‌లు తెలిపారు. గురువారం పట్టణంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో ఏర్పాటు చేసిన యూత్ కమిటీ సభ్యుల సమావేశం ఏసీయూసీఏ ఆదోని పట్టణ అధ్యక్షులు ఆనంద్‌రాజ్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆదోని క్రిస్టియన్ యునైటెడ్ చర్చెస్ అసోసియేషన్ అనుబంధంగా దాదాపు 13 సబ్ కమిటీలు ఎన్నుకోవడం జరిగిందన్నారు. ఇందులో భాగంగా యూత్ కమిటీకి అన్నివిధాలుగా అర్హులైన విద్యావంతుడు, సత్ప్రవర్తన కలిగిన మాధవరం సుమంత్‌ను ఏసీయూసీఏ బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ ఆమోదంతో యూత్ కమిటీ ఆదోని పట్టణ సెక్రటరీగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. అనంతరం మాధవరం సుమంత్‌కు పూలమాలలు వేసి సత్కరించారు. ఈ సమావేశంలో ఏసీయూసీఏ ఆదోని పట్టణ గౌరవాధ్యక్షులు పాస్టర్ అల్బర్ట్, అధ్యక్షులు పాస్టర్ ఆనంద్‌రాజ్, కార్యదర్శి పాస్టర్ బేతపూడి ఎజ్రా శ్రీధర్, ట్రెజరర్ థామస్, బోర్డు ఆఫ్ డైరెక్టర్స్ పాస్టర్ ఎంఎంరావు, యూత్ కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులు క్రమశిక్షణతో మెలిగితేనే విజయం తమ సొంతం - జేఎస్ఎస్ బ్రహ్మనందాచారి

**బనగానపల్లెరూరల్,నవంబర్9,ప్రభాతవార్త:** బనగానపల్లె మండల పరిధిలోని రామతీర్థం గ్రామంలో గల జిల్లా పరిషత్ పాఠశాల నందు గురువారం శ్రీ జేకేఆర్ సంక్షేమ సంఘం అధ్యక్షులు జేఎస్ఎస్ బ్రహ్మనందాచారి అధ్యక్షతన తెలంగాణ రాష్ట్రం జోగులాంబ గద్వాల పట్టణానికి చెందిన విద్యాభారతి ఫౌండేషన్ చైర్మన్ సుబ్బరాజు సహకారంతో మొదటి ర్యాంకు వంద సూత్రాల యండమూరి వీరేంద్రనాథ్ రచించిన పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేయడం జరిగింది.అనంతరం విద్యార్థులకు విద్యా విశిష్ఠత పై సదస్సు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా బ్రహ్మనందాచారి మాట్లాడుతూ విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదలతోనే మెలగాలని తద్వారా వారికి విజయం సొంతమవుతుందన్నారు.అదే విధంగా విద్యతోనే విద్యార్థులకు ఉజ్వల భవిష్యత్తు సాధ్యమవుతుందన్నారు.అలాగే విద్య విశిష్ఠత,నైతిక విలువలు కష్టపడడం ద్వారా సాధించవచ్చునన్నారు.అదే విధంగా విద్యార్థులకు విద్య విశిష్ఠత,విజయాలను వివరించారు.అనంతరం పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ఎం సురేంద్రబాబు మాట్లాడుతూ దాత అయిన విద్యాభారతి ఫౌండేషన్ చైర్మన్ సుబ్బరాజుకు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే విద్యార్థులకు విద్య యొక్క విశిష్ఠత గురించి వివరించారు.విద్యార్థులు కష్టపడి కాకుండా ఇష్టపడి చదివితేనే మంచి ఫలితాలు సాధించవచ్చునన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాజశేఖర్,బద్రి నారాయణ,వెంకటస్వామి, నాగపుల్లమ్మ,సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణకు తక్షణమే చట్టబద్ధత కల్పించాలి

**దేవనకొండ,నవంబరు 9,ప్రభాతవార్త :** ఎస్సి రిజర్వేషన్ల వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని కేంద్రప్రభుత్వాన్ని కోరుతూ ఈ నెల 11వ తేదీన హైదరాబాద్‌లో జరిగే మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభను విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా సీనియర్ నాయకులు సుధాకర్ కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్సి రిజర్వేషన్ ఫలాలను జనాభా ప్రతిపాదికన ఎస్సిలోని అన్ని కులాలకు పంచాలన్నదే ఎమ్మార్పీఎస్ లక్ష్యమన్నారు. ఎస్సి వర్గీకరణ కోసం 29ఏళ్లుగా ఎమ్మార్పీఎస్ అలుపెరుగని పోరాటాలు చేసిందని పేర్కొన్నారు. మాదిగ ఉపకులాల విశ్వరూప మహాసభకు ముఖ్యఅతిథులుగా ప్రధానమంత్రి నరేంద్రమోడీ హాజరవుతున్నారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు మాదన్న,నరసింహుడు,సూరన్న, తిరుపతయ్య,మార్కండేయ,రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి హయాంలో బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీట

:-టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి

**ఎం.తాండ(మంత్రాలయం),నవంబర్ 9,ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ హయాంలోనే రాష్ట్రంలోని బడుగు,బలహీన వర్గాలకు పెద్దపీట వేశారని టిడిపి రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు.గురువారం మండల పరిధిలోని ఎం.తాండ గ్రామంలో బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమం నిర్వహిం చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ టిడిపి పార్టీ అధికారం చేపడితే రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజలకు న్యాయం జరుగుతుందన్నారు.ఇంటింటికి తిరుగుతూ టిడిపి చేపట్టబోయే సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించారు.అంతకుముందు గ్రామంలో ఉన్న గ్రామదేవతకు ప్రత్యేక పూజలు చేశారు.ఈ కార్యక్రమంలో బిసిసెల్ అధ్యక్షులు అమర్‌నాథ్‌రెడ్డి,నాయకులు తిరుమల నాయక్,నారాయణ నాయక్,లింగప్ప నాయక్,గణపతి నాయక్,శీను నాయక్,లోక్‌నాయక్,వెంకటేష్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## కట్టడాన్ని అడ్డుకున్న కాలనీవాసులు

**మద్దికెర,నవంబరు 9,ప్రభాతవార్త :** మద్దికెర మండల కేంద్రంలోని కుమ్మురమ్మ బావి కాలనీవాసులు ఓ ప్రజాప్రతినిధి అడ్డుకోవడం జరిగింది. ఆ బావి చుట్టూ కాంపౌండ్ వాల్ నిర్మాణం పనులు చేపట్టడం జరిగింది. అయితే కాలనీవాసులు అడ్డుకోవడం దాకా దారి తీసింది. వివరాల్లోకి వెళితే గతంలో బావి బూంచి వేసి అక్కడ నాగులకట్ట నిర్మాణం చేపట్టాలని కాలనీవాసులు నియోజకవర్గ ఎమ్మెల్యేకు వినతిపత్రం ఇవ్వడం జరిగింది. తక్షణమే ఎమ్మెల్యే ఆదేశాల మేరకు చాకచక్యంగా పనులు పూర్తి చేయడం జరిగింది. ఓ ప్రజా ప్రతినిధి నాగులకట్ట నిర్మించుకోకుండ తన సొంత నిధులతో బావి చుట్టూ కాంపౌండ్ వాల్ ఏర్పాటు చేయడానికి కంకణం కట్టాడు. ఈ విషయాన్ని గమనించిన కాలనీవాసులు పెద్దఎత్తున అక్కడికి తరలివెళ్లి పనులు అడ్డుకోవడం జరిగింది. చేసేదేమీ లేక ఆ ప్రజాప్రతినిధి కట్టిన గోడను గురువారం కూల్చివేయడం జరిగింది. కాలనీవాసులు గతంలో అనుకున్న మాదిరిగానే నాగులకట్ట నిర్మాణం చేపట్టడానికి సంసిద్ధులయ్యారు.

## అనాధాశ్రమంలో అన్నదానం

**ఆస్పరి,నవంబరు 9,ప్రభాతవార్త :** మండల పరిధిలోని తొగలగల్లు గ్రామానికి చెందిన చిట్టెన్న,పద్మావతి దంపతుల కుమారుడు రంగస్వామికి ఉద్యోగం రావడంతో మొదటి జీతం ఆదోని పట్టణ శివారులో ఉన్న జీవనజ్యోతి అనాధాశ్రమంలో అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారి తల్లిదండ్రులు మాట్లాడుతూ మహారాష్ట్రలోని జార్ఖండ్‌లో తమ కుమారుడు రంగస్వామికి ప్రభుత్వ ఉద్యోగం వచ్చి మొదటి జీతం తీసుకోవడంతో అనాధాశ్రమంలో ఉండే వృద్ధులు,అనాథలకు అన్నదాన కార్యక్రమం నిర్వహించా మన్నారు. తమ కుమారుడు బాగా కష్టపడి చదివి ఉద్యోగం సంపాదించినందుకు మా కుటుంబం సంతోషంగా ఉందన్నారు. ఈ ఆనందంతోనే అనాధాశ్రమానికి వెళ్లి దాదాపుగా 100మందికి అన్నదానం చేయడం మా అదృష్టమన్నారు. రంగముని,రాము,సరస్వతి,జయమ్మ,నాగలక్ష్మి,జయలక్ష్మి తదితరులున్నారు.

## అమరవీరుల ఆశయాలను సాధించుకుందాం..!

:- నాయకల్లులో చంద్ర పుల్లారెడ్డి వర్ధంతి సభ

**కల్లూరు,నవంబరు 9,ప్రభాతవార్త :** గోదావరి లోయ ప్రతిఘటనోద్యమ నిర్మాత చంద్ర పుల్లారెడ్డి ఆశయ బాటలో ప్రతిఒక్కరు నడవాలని సీనియర్ నాయకులు ఖాజామొహిద్దీన్,రైతు కూలీ సంఘం తూర్పుగోదావరి జిల్లా అధ్యక్షులు సత్తిరాజులు పిలుపునిచ్చారు. గురువారం అమరవీరుల సంస్మరణ సభ మరియు చంద్ర పుల్లారెడ్డి 39వ వర్ధంతి సభ నాయకులు లక్ష్మన్న అధ్యక్షతన నిర్వహించారు. ముందుగా నాయకులు లక్ష్మన్న జెండావిష్కరణ చేసి అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ విప్లవ గీతాలు పాడారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుత చంద్ర పుల్లారెడ్డి నీలం రామచంద్రయ్య చూపిన విప్లవ మార్గంలో అనేక మంది మేధావులు,రైతులు,విద్యార్థులు,ఉద్యోగులు,మహిళలు నడిచారన్నారు. ఇదే మార్గంలో నాయకల్లు ఆంజనేయులు,కె ఎల్లయ్య,ఆర్ కృష్ణమూర్తి,టి రామయ్య,బాబయ్య,బుర్రకథ అయ్యన్న,మంగలి రంగన్న ఇలా ఎందరో తమ జీవితాలను అంకితం చేశారన్నారు. నూతన ప్రజాస్వామిక విప్లవంతోనే సమసమాజం ఏర్పాటు అవుతుందన్నారు. అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య కళాకారులు విప్లవ గీతాలు ఆలపించారు. అమరవీరులకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఐఎఫ్‌టియు జిల్లా అధ్యక్షులు రవీంద్రగౌడ్,కార్యదర్శి శేఖర్,రైతు కూలీ నంద్యాల జిల్లా అధ్యక్షులు స్వర్ణ పుల్లయ్య,అరుణోదయ సాంస్కృతిక సమాఖ్య తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు అరుణక్క,కమలక్క,నల్లగొండ రామన్న,వెంకన్న,సూర్యపేట లింగన్న,పుసులూరు సుందరం,నాయకల్లు శివుడు,వెంకటమ్మ,గ్రామ నాయకులు,ప్రజలు పాల్గొన్నారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

**నందవరం, నవంబరు 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి శ్రీకారం చుట్టిన వై ఏపీ నీడ్స్ జగన్ అనే కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని వైసీపీ మండల అధ్యక్షులు జే శివారెడ్డి గౌడ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కెఆర్ లక్ష్మీకాంతరెడ్డి పిలుపునిచ్చారు. గురువారం మండల కేంద్రమైన నందవరం సచివాలయ కార్యాలయ అవరణలో ఎమ్మిగనూరు నియోజకవర్గ ఎమ్మెల్యే చెన్నకేశవరెడ్డి అదేశాల మేరకు సమావేశాన్ని ఏర్పాటు చేశారు. పార్టీ శ్రేణులు, కార్యకర్తలు, అభిమానులు కలిసి వైయస్ఆర్‌సీపీ సంక్షేమ అభివృద్ధి బోర్డును పార్టీ జెండాను అవిష్కరించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వం ఏర్పడిన తరువాత అన్నివర్గాల వారికి సంక్షేమ పథకాలు అందజేశామన్నారు. ఇటు రాష్ట్ర అభివృద్ధిని మెరుగుపరుస్తునే అటు సంక్షేమంపై దృష్టిపెట్టిన ఘనత ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వానిదే అన్నారు. ప్రభుత్వం చేసిన మంచి పనులన్ని ప్రజలు చెప్పుకోవడంలో తప్పులేదన్నారు. సంక్షేమ పథకాలను ఇంటివద్దకు చేర్చిన ఘనత జగన్‌కే దక్కుతుందనా న్నరు. పూర్తిపాదర్శక పాలనలో ఎలాంటి అవినీతి అస్కారం లేకుండా లక్షల కోట్ల రూపాయల ప్రజల ఖాతాల్లోకి చేరాయన్నారు. అభివృద్ధితో పాటు సంక్షేమ కార్యక్రమాలు ఉండాలంటే జగన్ ముఖ్యమంత్రిగా కొనసాగాల్సి ఉంటుందన్నారు. జడ్పీటిసి నిఖిల్ చక్రవర్తి, గ్రామ సర్పంచ్‌లు వీరుపాక్షిరెడ్డి,తోట సావిత్రి, జేసిఎస్ కన్వీనర్ చాంద్‌బాష, వైసీపీ మండల ప్రధానకార్యదర్శి పేట శ్రీనివాసరెడ్డి, ఎండిపిఓ దశరథరామయ్య, ఈఓపిఆర్డీ ఈశ్వరయ్యస్వామి, వైసీపీ నాయకులు రమేష్‌గౌడ్, ఎల్లాగౌడ్, మీసాల సంపత్‌గౌడ్ వాలంటీర్లు, గృహసారధులు, వైసీపీ కార్యకర్తలు పాల్గొన్నారు.

## నాణ్యమైన పౌష్టికాహారం అందించడం అంగన్‌వాడి కేంద్రాలకే సాధ్యం

మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్

**ఆత్మకూరు నవంబర్9,ప్రభాతవార్త:** అనారోగ్యంతో బాధపడుతూ ఇబ్బందులు ఎదుర్కొంటున్న మహిళ గర్భిణిలకు, బాలింతలకు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం అంగన్‌వాడి కేంద్రాలకే సాధ్యమవుతుందని ఆత్మకూరు మున్సిపల్ వైస్ చైర్మన్ మూల రాజగోపాల్ తెలిపారు. గురువారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమంలో అంగన్‌వాడి పౌష్టికాహార స్టాల్‌ను సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైస్ జగన్‌మోహన్‌రెడ్డి చిన్నపిల్లలకు పౌష్టికాహారం లోపించిన మహిళలకు నాణ్యమైన ఆహారం అందించడం జరుగుతుందని వివరించారు. ఆరోగ్య జాగ్రత్తలు పాటిస్తూ అంగన్‌వాడిల ద్వారా సరఫరా అవుతున్న జగనన్న గోరుముద్ద, పౌష్టికాహారంపై ప్రజలకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడి సూపర్‌వైజర్ మూల విజయకుమారి, లక్ష్మీదేవి, ఓబులమ్మ, పూర్ణ, శీలం శేషు, శాలిఫైల్వాన్, రిటైర్డ్ వార్డన్ సుబ్బయ్య, అంగన్‌వాడి కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయండి..

**కోసిగి, నవంబరు 9, ప్రభాతవార్త :** ఈ నెల 14వ తేది నుండి 20వ తేది వరకు జిల్లా వ్యాప్తంగా జరుగనున్న జాతీయ గ్రంథాలయ వారోత్సవాలను జయప్రదం చేయాలని కోసిగి లైబ్రేరియన్ వెల్ఫర్ బుళ్లయ్య తెలిపారు.. వారోత్సవాలకు సంబందించి వివరాలను పాఠశాలల ప్రధానోపాధ్యాయులకు అందించారు.. అనంతరం లైబ్రేరియన్ బుళ్లయ్య మాట్లాడుతూ ఈ నెల 14వ తేదిన జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభమవుతాయని, 15వ తేదిన పుస్తక ప్రదర్శన, మాదకద్రవ్యాలపై అవగాహన, పుస్తక పఠనం ప్రాముఖ్యత, 16వ తేదిన గ్రంథాలయ ఉద్యమంలో పాల్గొన్న ప్రముఖులను స్మరించే కార్యక్రమం జరుగుతుందన్నారు.. అలాగే 17వ తేదిన కవి సమ్మేళనం, సెమినార్లు, రచయితల సందేశాలు ఉంటాయని, 18వ తేదిన పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులకు చిత్రలేఖనం, వ్యాసరచన, వక్తృత్వ, క్విజ్‌తో పాటు క్రీడల పోటీలు నిర్వహిస్తామన్నారు.. ఇక 19వ తేదిన దిశ చట్టం అలాగే మహిళా సాధికారకపై చర్చా వేదిక, 20వ తేదిన డిజిటల్ గ్రంథాలయాలపై విద్యార్థులకు అవగాహన, సామూహిక స్వీయ పఠనం, చదవడం, మాకు ఇష్టం, జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ముగింపు, బహుమతులు ప్రధానం ఉంటుందని వివరించారు.. కావున ఈ సదావకాశాని ప్రతి ఒక్కరు వినియోగించుకోవాలని కోరారు..

## విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దాం

**వెల్దుర్తి,నవంబర్9,ప్రభాతవార్త :** విశ్వరూప మహాసభను విజయవంతం చేద్దామని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాయకంటి గిడ్డయ్య పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా స్థానిక పాతబస్టాండ్‌లోని అంబేద్కర్ విగ్రహం ఎదుట గురువారం ఆయన జిల్లా కో-కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్,మండల నాయకులతో కలిసి పోస్టర్‌లను విడుదల చేశారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జాతికోసం వర్గీకరణకై వ్యవస్థాక అధ్యక్షులు మందక్రిష్ణమాదిగ ఎన్నో కష్టాలను ఎదుర్కొని మనందరి మేలుకై హైదరబాద్‌లో ఈనెల 11న విశ్వరూప మహాసభ లక్షలాది మందితో నిర్వహిస్తున్నారన్నారు.ఈ సభకు ప్రధానమంత్రి నరేంద్రమోడి హాజరవుతున్నారన్నారు.ఎస్సీ వర్గీకరణకు శీతాకాల పార్లమెంట్ సమావేశాల్లో బిల్లు ప్రవేశపెట్టాలని డిమాండ్‌తో ఈ సభ నిర్వహిస్తున్నారని మనమంతా ఇంటికి ఒకరు లాగా ఈ మండలం నుంచి వేలాదిగా తరలివెళ్లాలని ఆయన కోరారు.అదేవిధంగా తమ నాయకుని పోస్టర్‌లను గుర్తుతెలియని వారు చించివేశారని ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని ఆయన ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు నాయకంటి గిడ్డయ్య,సీనియర్ నాయకులు ఎం.బజారు,జిల్లా కో-కన్వీనర్ రెడ్డిపోగు భాస్కర్,కలుగోట్ల వెంకటేష్,శివరాజు,సూరి నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వై ఏపీ నీడ్స్ జగన్ కార్యక్రమంలో ఎంపిపి బుగ్గన

**బేతంచెర్ల,నవంబర్9,ప్రభాతవార్త:** మండల పరిధిలోని అంబాపురం గ్రామంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్య క్రమంలో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి పాల్గొని రాష్ట్రంలో ఎప్పుడులేని విధంగా సంక్షేమ పథకాలను అమలు చేసిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందని వీటిని కొనసాగించుకునేందుకు జగనన్న మళ్లీ ముఖ్యమంత్రి కావాలన్నారు.గురువారం సంక్షేమ పథకాల బోర్డును ఆవిష్కరించడం జరిగింది.అలాగే వైఎస్సార్‌సీపీ జెండాను ఆవిష్కరించిన అనంతరం జరిగిన సమావేశంలో ఎంపిపి బుగ్గన నాగభూషణంరెడ్డి,వైఎస్సార్‌సీపీ సీనియర్ నాయకులు బాబుల్‌రెడ్డి,మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి,గూని నాగరాజు,సింగిల్‌విండో అధ్యక్షులు రుద్రవరం నారాయణ,గోరుమానుకొండ సర్పంచ్ వెంకటేశ్వర్లు కలిసి పాల్గొనడం జరిగింది.ఈ సందర్భంగా రాష్ట్రంలో అన్ని వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అమలుచేసిన తీరును వివరించడం జరిగింది.అలాగే మహిళల కోసం అనేక ఆర్థిక చేయూతనందించే పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.విద్యార్థులకు నాడు నేడు ద్వారా ఆహ్లాదకరమైన పాఠశాలలను తీర్చిదిద్దడంతోపాటు వారి విద్యను కొనసాగించేందుకు అమ్మఒడి,విద్యాదీవెన,వసతిదీవెన లాంటి అనేక పథకాలను అమలు చేయడం జరిగిందన్నారు.వైద్యం కోసం ఆరోగ్యశ్రీతోపాటు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా ఆర్థిక చేయూతనివ్వడం జరుగుతుందన్నారు.రైతుల కోసం అనేక రూపాల్లో సబ్సిడీ విత్తనాలు,రైతు రుణమాఫీ,యంత్రాల కోసం రాయతీలు,పంటబీమా అందించడం జరుగుతుందన్నారు.ఇలా ప్రతిఒక్క వర్గానికి అన్ని రకాల సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు ముఖ్యమంత్రి జగనన్ననేనని అందుకే మళ్లీ జగన్ ఆంధ్రప్రదేశ్‌కు ముఖ్యమంత్రి అవ్వాలని ప్రజల ఆకాంక్ష అని వారన్నారు.దీని కోసం ప్రతిఒక్కరు ఆలోచించి నిర్ణయం తీసుకోవాలని హితవు పలికారు.ఈ సమావేశంలో అంబాపురం గ్రామానికి చెందిన వైసీపీ నాయకులు పాపాసాని చంద్రశేఖర్‌రెడ్డి,మాజీ సర్పంచ్ యాదగిరి వెంకటేశ్వర్లు,రమణారెడ్డి, మాధవస్వామి,మధు,సచివాలయ కన్వీనర్లు,గృహసారథులు,వలంటీర్లు పాల్గొన్నారు.

## అధోనిలో జగనన్న చెబుదాం - స్పందన కార్యక్రమంలో

**కర్నూలు అర్బన్, నవంబరు 9, ప్రభాతవార్త:** ఈనెల 10వ తేదిన అధోనిలో జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జిల్లా కలెక్టరు డా.జి.సృజన గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఆదివారం ఎంపిడిఓ కార్యాలయంలో ఉయదం 10 గంటల నుంచి జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరిస్తామని ఈ అవకాశాన్ని అధోని పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టరు కోరారు.

## ప్రభుత్వ వైద్యశాలలో గర్భిణీలకు అన్నదానం

**నందికొట్కూరు,నవంబర్ 9,ప్రభాతవార్త:** పట్టణంలోని ప్రభుత్వ వైద్యశాలలో వివిధ గ్రామాల నుండి గర్భవతులు,బాలింతలు పరీక్షల నిమిత్తం వచ్చిన వారికి జవ్వాజి సుంకన్నగౌడ్ సేవా సమితి ఆధ్వర్యంలో ఆర్యవైశ్య సంఘం నిర్వాహాకులు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు. గురువారం జరిగిన ఈ కార్యక్రమంలో వక్తలు మాట్లాడుతు స్కానింగ్, ఇతర పరీక్షల కోసం వచ్చేవారు వైద్యశాల పట్టణానికి దూరంగ ఉండడంతో ఆహారం కోసం వారు ఇబ్బంది పడకుండా సేవా సమితి ఈ సౌకర్యం ఏర్పాటు చేయడం హర్షణీయమని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, వైద్యాధికారిణి శ్వేత, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు వీరబొమ్మ నాగసత్యనారాయణ, బద్రిశెట్టి సురేష్, కార్యవర్గ సభ్యులు దిండుగుర్తి నాగేశ్వరావు, భీంశెట్టి జయరాం, వి.శ్రీనువాసులు, కొప్పరపు నాగరాజు, సర్విశెట్టి పార్థసారథి, సేగు నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాభివృద్ధే తమ లక్ష్యం

:- ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్

**హొళగుంద,నవంబరు 9,ప్రభాతవార్త :** గ్రామాభివృద్ధే తమ లక్ష్యమని ఎండి హళ్లి సర్పంచ్ సుధాకర్ అన్నారు. గురువారం మండల పరిధిలోని ఎండి హళ్లి గ్రామంలోపి ఎస్సి కాలనీలో లక్ష్మమ్మ అవ్వ గుడి దగ్గర నూతనంగా బోరు వేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే వేసవిని దృష్టిలో ఉంచుకుని బోరు వేయించినట్లు తెలిపారు. గ్రామాభివృద్ధికి అహర్నిషలు కృషి చేస్తానని గ్రామంలో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలన్నారు. ఈ కార్యక్రమంలో కురువ తిక్కన్న,లక్ష్మన్న,గాదిలింగ, అంజినేయులు,గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## కార్మికుల సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం

**ఆస్పరి,నవంబరు 9,ప్రభాతవార్త :** కార్మికుల సమస్యల పరిష్కారంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని ఏఐటియుసి జిల్లా ఉపాధ్యక్షులు రామాంజనేయులు,సిపిఐ జిల్లా సమితి సభ్యులు నాగేంద్రయ్య,మండల కార్యదర్శి విరుపాక్షిలు విమర్శించారు. గురువారం స్థానిక కార్యాలయంలో ఏఐటియుసి మండల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కార్మికులు పోరాడి సాధించుకున్న 44కార్మిక చట్టాలను 4రకాలుగా విభజించి కార్మికులకు తీవ్ర అన్యాయం చేశారన్నారు. సిఎం జగన్ భాద్యతలు చేపట్టినప్పటి నుంచి కార్మికులకు లబ్ది చేకూరలేదన్నారు. అనంతరం నూతన కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఏఐటియుసి మండల గౌరవ అధ్యక్షులుగా హనుమంతు, అధ్యక్షులుగా చంద్రశేఖర్,ఉపాధ్యక్షులుగా రామాంజిని,సరోజమ్మ,ప్రధాన కార్యదర్శిగా కృష్ణమూర్తి,సహాయ కార్యదర్శులుగా వీరేష్,ప్రమీళమ్మ,కోశాధికారిగా చాయాదేవితో పాటు 15మందిని కార్యవర్గ సభ్యులుగా 30మందిని మండల సమితి సభ్యులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కౌలు రైతు సంఘం జిల్లా కార్యదర్శి తిమ్మయ్య,ఏఐవైఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు అంగడి వీరేష్,సిపిఐ సీనియర్ నాయకులు బ్రహ్మయ్య,మండల కార్యదర్శి రమేష్,ఏఐటియుసి నాయకులు సురేష్, శ్రీను,గణేష్,శ్రీనివాసులు,రాజు,ఆంజనేయ,హుసేని,రంగన్న,రామకృష్ణ,గోపాల్,శివ,హనుమంతు ,వీరభద్ర,జానకిరాముడు,గోపాల్,పరమేష్,ఉరుకుందులు పాల్గొన్నారు

## దత్తాత్రేయస్వామివారికి విశేష పూజలు

**శ్రీశైలంప్రాజెక్టు,నవంబర్09,ప్రభాతవార్త :** లోక కల్యాణంకోసం దేవస్థానం గురువారంనాడు ఆలయప్రాంగణంలోని త్రిఫలవృక్షం క్రింద నెలకోని ఉన్న శ్రీదత్తాత్రేయస్వామివారికి విశేషపూజలను నిర్వహించడం జరిగింది.కాగా దేవస్థానసేవగా(సర్కారిసేవగా)ఈ కైంకర్యం జరిపించబడింది.ఈ పూజా కార్యక్రమం నిర్విఘ్నంగా జరిగేందుకు ముందుగా మహగణపతిపూజను జరిపించబడింది.ఆ తరువాత దత్తాత్రేయస్వామివారికి పంచామృతాభిషేకం,విశేష పూజలు నిర్వహించబడ్డాయి.లోకోద్ధరణకోసమై బ్రహ్మ,విష్ణు,మహేశ్వరులు ఒకే స్వరూపములో దత్తాత్రేయునీగా అవతరించారు.అందుకే త్రిమూర్తి స్వరూపునిగా దత్తాత్రేయుడు ప్రసిద్దుడు.కాగా శ్రీశైలక్షేత్రానికి దత్తాత్రేయుల వారికి ఎంతో దగ్గర సంబందం ఉంది.ఆలయ ప్రాంగణంలోని త్రిఫల వృక్షం క్రింద దత్తాత్రేయలవారు తపస్సు చేశారని ప్రతీతి.అందుకే ఈ వృక్షానికి దత్తాత్రేయ వృక్షమని పేరు.కాగా దత్తాత్రేయస్వామివారు కలియుగంలో గోదావరితీరాన పిఠాపురంలో శ్రీపాదవల్లభునిగా జన్మించారు.వీరు ఒకసారి శ్రీశైలక్షేత్రంలోనే చాతుర్మాస్య వ్రతాన్ని ఆచరించినట్లుగా గురుచరిత్రలో చెప్పబడింది.

## దళితుడిపై అక్రమ కేసులు పెట్టడం దారుణం

**పత్తికొండ,నవంబరు 9,ప్రభాతవార్త :** దళిత నాయకుడైన రాజేష్‌పై టివి9 వారు అక్రమకేసులు పెట్టడం దారుణమని తెదేపా ఎస్సి సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షులు ముత్యాల తిరుపాల్, జిల్లా కార్యదర్శి బోనాల కాశీలు అన్నారు. తెదేపా రాష్ట్ర ఎస్సి సెల్ పిలుపుమేరకు ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు ఆంజనేయులు ఆద్వర్యంలో మహాసేన అధ్యక్షులు రాజేష్‌పై టివి9 వారు పెట్టిన అక్రమ కేసులు ఎత్తివేయాలని పోలీసులకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కేసులు కుట్రపూరితంగా,ఉద్దేశపూర్వకంగా పెట్టి దళిత నాయకుడు రాజేష్‌ను ఇబ్బందికి గురి చేయడం జరిగిందన్నారు. కావున ఉద్దేశపూర్వకంగా కేసులు పెట్టిన రజనీకాంత్,దేవినావల్లిలపై చట్టపరమైన చర్యలు తీసుకుని ఎస్సి,ఎస్టి యాక్ట్ నమోదు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో హోసూరు వీరేష్,రామాంజనేయులు,సుదర్శన్,ఎస్టి సెల్ మండల అధ్యక్షులు రవీంద్ర నాయక్,కృష్ణ నాయక్,హోసూరు రాఘవేంద్ర, లక్ష్మీనారాయణ,చందోలి రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రానికి వైకాపా పాలన ఎంతో అవసరం

**వెలుగోడు, నవంబరు9,ప్రభాతవార్త :** రాష్ట్రానికి వైయస్ ఆర్ కాంగ్రెస్‌పార్టీ పాలన ఎంతో అవసరం అని ఎంపిపి లాలం రమేష్ అన్నారు.మండల పరిధిలోని అబ్దుల్లాపురం గ్రామంలో గురువారం జరిగిన కార్యక్రమంలో రాష్ట్రానికి వైయస్ జగన్ ఎందుకు కావాల్లో అన్న కార్యక్రమంలో వైకాపా నాయకులు ప్రసంగించారు.వైకాపా అధికారంలోకి వచ్చిన తరువాత అబ్దుల్లాపురం గ్రామపంచాయతి పరిధిలో రూ1.68 కోట్లతో వివిధ అభివృద్ధి పనలు చేపట్టినట్లు తెలిపారు.రాష్ట్రంలో ఆర్థికలోటు ఉన్నా పేదప్రజల సంక్షేమమే ధ్యేయంగా పటు సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఎంపిడివో అమానుల్లా వైకాపా నాయకుఉ అంబాల ప్రభాకర్‌రెడ్డి,దేశం తిరుపంరెడ్డి,సహకార సంఘం అధ్యక్షులు వంగాల నాగేశ్వరరెడ్డి,విద్యుత్‌శాఖ డైరక్టర్ శశికళారెడ్డి,రామ్మోహన్‌రెడ్డి,ఇలియాస్,ముంతల విజయభాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్‌క్రాస్ సొసైటికి తమ అండదండలు ఎల్లప్పుడు ఉంటాయి



**(మొదటి పేజీ తరువాయి)** ఈసందర్భంగా ఏర్పాటు చేసిన రక్తదాన శిబిరంలో 25 మంది రక్తదానం చేయగా 50 మంది అవయవదాన పత్రంపై సంతకాలు చేయడం జరిగిందని రెడ్‌క్రాస్ చైర్మన్ దస్తగిరి తెలిపారు. రెడ్‌క్రాస్ సేవా కేంద్రం ద్వారా అక్సిజన్ కన్సట్రేటర్స్, వీల్‌చైర్‌లు అవసరమైన వారికి అందుబాటులో ఉంచుతామన్నారు. రెడ్‌క్రాస్ జిల్లా కార్యాలయం ద్వారా విద్యాసంస్థల్లో, ఫ్యాక్టరీలలో సిపిఆర్, ఫస్ట్ ఎయిడ్‌పై శిక్షణ ఇవ్వడంతో పాటు రక్తదానం అవయవదానం సీజనల్ వ్యాధులు ఇతర సామాజిక అంశాలపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయడంతో పాటు విరివిగా రక్తదాన శిబిరాలు, వైద్యశిబిరాలు అధికారులు, ప్రజాప్రతినిధుల సహకారంతో ఏర్పచడానికి ప్రణాళికలు సిద్ధం చేస్తున్నామన్నారు.

# అనాథ శవానికి అంత్యక్రియలు చేసిన ఆ నలుగురు



**బేతంచెర్ల, నవంబర్9, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గోర్లగుట్ల సమీపంలో మృతి చెందిన నారాయణ(60)అనే సాధువు భిక్షాటన చేసుకుంటూ జీవనం సాగిస్తూ గురువారం మృతి చెందడంతో ఆ నలుగురు స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపక అధ్యక్షులు వన్నూరు బాషా ఆధ్వర్యంలో అంత్యక్రియలు నిర్వహించారు. గోవిందిన్నె-గోర్లగుట్ట గ్రామాల్లో మృతుడు భిక్షాటన చేస్తూ జీవనం చేస్తుండేవాడని అనారోగ్యంతో గోర్లగుట్ట సమీపంలో సహజంగా మరణించాడు. గ్రామస్థులు మృతుడికి ఎవరులేరని అంత్యక్రియలు చేయాలని సమాచారం ఇవ్వడంతో ఆ నలుగురు స్వచ్ఛంద సంస్థ వన్నూరుబాషా, సభ్యులు మహేశ్వరరెడ్డి, లక్ష్మిరాఘవ, యూసుబ్, మాబాషాలు సాధువు మృతదేహానికి అంత్యక్రియలు నిర్వహించారు. వీరితోపాటు గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాలలోని ప్రతి సమస్య పరిష్కారానికి కృషిచేయాలి



**ఆళ్లగడ్డ, నవంబరు 9, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ మండల పరిధిలోని అన్ని గ్రామాలలో సమస్యలను తెలుసు కొని వెంటనే పరిష్కారానికి అధికారులు, ప్రజాప్రతినిధులు భాగస్వామ్యంతో కృషిచేయాలని ఆళ్లగడ్డ మండల ప్రజాపరిషత్ అధ్యక్షులు గజ్జల రాఘవేంద్రారెడ్డి సూచించారు. గురువారం స్థానిక ఎంపిడిఓ సమావేశపు హాల్‌లో మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఎంపిడిఓ, ఎంఆర్ఓ, వైస్ ఎంపీపీ వివిధ శాఖల అధికారులతో నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈఏడాది వర్షాలు తక్కువగా ఉన్న కారణంగా మండల పరిధిలోని గ్రామాలలో అనేక సమస్యలు తలెత్తుతాయని వాటిని ముందు జాగ్రత్త చర్యల ద్వారా అధికమించాలన్నారు. అలాగే ప్రభుత్వం అందించే పథకాలు అర్హులైన ప్రతిఒక్కరికి చేరేవిధంగా చేయాల్సిన బాధ్యత మనందరిపై ఉందన్నారు. అధికారులు తనిఖీలు నిర్వహించే సమయాల్లో ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలని అలాగే అధికారులకు సర్పంచులు, ఎంపిటిసిలు సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతి సమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి సత్వరమే పరిష్కారానికి కృషిచేస్తామని ఆయన తెలిపారు. అనంతరం వైస్ ఎంపీపీ నరసింహ ప్రసాద్, ఎంపీడీఓ మహబూబ్‌ఖాన్, ఎంఆర్ఓ హరినాథ్‌రావులు మాట్లాడిన తదుపరి వివిధశాఖల అధికారులు గ్రామాల్లోని అభివృద్ధి పనులను వివరించి పెండింగ్‌లో ఉన్న వాటిని ఎంపీపీ, వైస్ ఎంపీపీ, ఎంపీడిఓ ఎమ్మార్వోల దృష్టికి తెచ్చారు. వాటిని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లి పరిష్కరిస్తామని వారు తెలిపారు. ఈకార్యక్రమంలో వివిధ శాఖల అధికారులు, సర్పంచులు, ఎంపీటిసిలు, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# అఖిలపక్ష, ప్రజాసంఘాల రౌండ్‌టేబుల్ సమావేశం విజయవంతం



**కర్నూలు న్యూసిటి, నవంబరు 9, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు, జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ రాష్ట్ర బిసిసెల్ అధ్యక్షులు కొల్లు రవీంద్ర అదేశాల మేరకు రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో జోన్లవారిగా అఖిలపక్ష బిసి రౌండ్ టేబుల్ సమావేశాలు నిర్వహించడం జరిగింది. ఇందులో భాగంగా కర్నూలు జిల్లాలో టిడిపి అధ్వర్యంలో అఖిలపక్ష పార్టీల, కుల సంఘాల బిసి రౌండ్ టేబుల్ సమావేశం కర్నూలు మౌర్యాఇన్ నందు నిర్వహించారు. సమావేశాన్ని విజయవంతం చేసినందుకు జిల్లాపార్టీ అధ్యక్షులు బిటి నాయుడు, రాష్ట్ర బిసి సాధికార కమిటీల కన్వీనర్ వై నాగేశ్వర్‌రావు యాదవ్ కృతజ్ఞతలు తెలిపారు. గురువారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయం నుండి పత్రికల వారితో మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అనుసరిస్తున్న బిసి కులాల వ్యతిరేక విధానాల కారణంగా బిసి అన్నివిధాలుగా నష్టపోతున్నారని అందువల్లనే రౌండ్‌టేబుల్ సమావేశం జరిగిందని ఇందులో వివిధ బిసి కులాలకు చెందిన మేధావులు, విద్యావంతులు, ఉన్నతస్థాయి వ్యక్తులు, వివిధ పార్టీలకు చెందిన బిసి సామాజికవర్గాల నాయకులు హాజరయి తమ అమూల్యమైన సలహాలు సూచనలు ఇవ్వడం జరిగింది. వారంతా విలువైన సమయాన్ని కేటాయించి రౌండ్‌టేబుల్ సమావేశానికి ప్రతిఒక్కరికి పేరు పేరున కృతజ్ఞతలు తెలిపారు. రానున్న రోజుల్లో కూడ దుష్ట వైకాపా పాలన నుండి రాష్ట్రాన్ని కాపాడేందుకు అన్నివర్గాల, బిసి సామాజికవర్గాల వారు ముందుకు వచ్చిన టిడిపికి మద్దతు ఇచ్చి చంద్రబాబును ముఖ్యమంత్రిని చేయాలన్నారు. కార్యక్రమంలో పార్టీ క్రిస్టియన్‌సెల్ ఉపాధ్యక్షులు ఏవైయస్ బాబురాజ్, దివ్యాంగుల కమిటీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యల్లప్ప, జిల్లా అధ్యక్షులు మద్దిలేటిలు పాల్గొన్నారు.

# నగన్‌తోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యం - ఎంపీపీ దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి



**బండిఆత్మకూరు, నవంబరు 9, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డితోనే రాష్ట్రం అభివృద్ధి చెందుతుందని మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని సచివాలయం-1 నందు నవరత్నాలు ఆంధ్రుల ప్రగతికి రథచక్రాలు అనే నినాదంతో మా నమ్మకం నువ్వేజగన్ కార్యక్రమంలో భాగంగా పల్లెకు పోదాం గురువారం మండల కేంద్రంలో నిర్వహించారు. ఈసందర్భంగా ఎంపీపీ మాట్లాడుతూ బండిఆత్మకూరు గ్రామానికి గత నాలుగున్నర సంవత్సరాల్లో రూ. 25,06,54,000 అభివృద్ధి పనులు చేపట్టామని తెలిపారు. ఆంధ్రరాష్ట్రానికి జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలి అనే అంశంపై వివరించారు. గ్రామ స్థాయి నుండి సచివాలయం, రైతు భరోసా, గృహనిర్మాణాలు, సిసి రోడ్లు, పొదుపు లక్ష్మీ మహిళలకు డ్వాక్రా రుణాలు ప్రతిపేదవానికి నవరత్నాల పథకంలో లబ్ధిచేకూరుస్తున్నారని అందుకు ఏపీ జగన్ కావాలని తెలిపారు. ప్రతిపేదకుటుంబాన్ని ఆర్థికంగా అభివృద్ధి చెందేందుకు ప్రభుత్వం రకరకాల పథకాలు చేపడుతుందని తెలిపారు. జగనన్న ఆరోగ్యసురక్ష ద్వారా ప్రతి ఇంటికి వైద్యసేవలు అందించడంతో ఆరోగ్యంగా ఉన్నారని తెలిపారు. ప్రజలకు మంచి చేస్తుంటే ప్రతిపక్ష పార్టీల నాయకులు ఓర్చుకోలేక కడుపు మంటతో అసత్య ప్రచారాలు చేస్తున్నారని పేర్కొన్నారు. శిల్పా అంటే అభివృద్ధి, అభివృద్ధి అంటే శిల్పా అని మరోసారి శిల్పాకు ఓటు వేసి గెలిపించాలని పల్లెకుపోదాం కార్యక్రమంలో తెలిపారు. పల్లెకు పోదాం కిట్లకు వాలంటర్లకు పంపిణి చేశారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ బారెడ్డి శ్రీనివాసరెడ్డి, జేసిఎస్ మండల కన్వీనర్ పుల్లారెడ్డి సింగిల్‌విండో చైర్మన్ బూరం శివలింగం, మార్కెట్‌యార్డు డైరెక్టరు విక్రంసింహ నాయక్, సర్పంచ్ సంధ్య, రఘు, వైస్ ఎంపీపీ ముంతల మధురాణి, రాగాల వెంకటరమణ, కో-అప్షన్ మెంబరు జమాల్‌బాష, మాజీ జడ్పీటిసి మద్దిలేటి, సర్పంచ షబ్బీర్, మాజీ సర్పంచ్ సుజాతమ్మ, కృష్ణమల్లారెడ్డి, ఎంపిడిఓ వాసుదేవగుప్తా, ఈఓఆర్డీ శ్రీనివాసులు, పంచాయితీకార్యదర్శి నటరాజ్, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# సామూహిక విజయ మహామంత్రం -హనుమాన్ చాలీసా పారాయణం



**కర్నూలు విద్య, నవంబరు 9, ప్రభాతవార్త:** శ్రీరామ జన్మభూమి తీర్థక్షేత్ర ట్రస్ట్ అయోధ్య నందు శ్రీశ్రీశ్రీ పూజ్య పెజావర్ పీఠం శ్రీ విశ్వతీర్థ ప్రసాదస్వామిజీ చేతుల మీదుగా శ్రీరాముని అంక్షితలు స్వీకరించిన దక్షిణాంధ్ర విశ్వహిందూపరిషత్ ప్రతినిధులు ఏకాంత రామాలయం వన్ టౌన్ కర్నూలు చేరుకున్నాయి. ఈసందర్భంగా విజయ మహామంత్రం 108 సార్లు అండ్ హనుమాన్ చాలీసా ఐదు సార్లు సామూహిక పారాయణం అనంతరం విశ్వహిందూ పరిషత్ జిల్లా అధ్యక్షులు గోరంట్ల రమణ పవిత్రమైన రామ్ లల్ల అక్షింతలు శ్రీ రామాలయ ప్రఖండ ఎంతో పుణ్యం చేసుకుందని తెలుపుతూ జనవరి 22న అయోధ్య రామమందిరంలో ప్రాణప్రతిష్ఠ జరిగే సమయానికి కర్నూలు జిల్లా ప్రి హిందూ ఇంటికి అంక్షితలు చేరవేస్తామని అయోధ్య చిత్రనమూనా పటాన్ని కరపత్రాన్ని అందజేస్తామని తెలిపారు.

# డిఎంహెచ్‌ఓను మర్యాదపూర్వకంగా కలిసిన ఏపీ ట్రైబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు



**నంద్యాల హాస్పటల్, నవంబరు 9, ప్రభాతవార్త:** ఆంధ్రప్రదేశ్ ట్రైబల్ ఫెడరేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బైరి ఓంకారం నంద్యాల జిల్లా డిఎంఅండ్‌హెచ్ఓ డా. ఆర్ వెంకటరమణ మర్యాదపూర్వకంగా కలిసి ఆయనను ఘనంగా శాలువ, పుష్పగుచ్ఛంతో సన్మానించి సత్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా అసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యం అందించడంలో డిఎంఅండ్‌హెచ్ఓ విజయవంతంగా కృషిచేస్తున్నందుకు ఆయన కృషిని గుర్తిస్తు ఘనంగా సన్మానించడం జరిగిందన్నారు. కార్యక్రమంలో డా. శ్రీనివాసులు, ట్రైబల్ ఫెడరేషన్ సభ్యులు ఎం పరమేష్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం

**ఆదోని, నవంబరు 9, ప్రభాతవార్త :** ఈ నెల 10వ తేదీన (నేడు) జిల్లా కలెక్టర్ డా. సృజన అధ్యక్షతన జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ గురువారం ఓప్రకటనలో తెలిపారు. ఆదోని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల సిల్వర్ జూబ్లీ హాల్ నందు ఉదయం 10గంటల నుంచి జగనన్నకు చెబుదాం-స్పందన కార్యక్రమం ద్వారా ప్రజల నుండి సమస్యల వినతులను స్వీకరిస్తామని ఈ అవకాశాన్ని ఆదోని పట్టణ, మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ కోరారు.

# సబ్ ట్రెజరీని సందర్శించిన జిల్లా ట్రెజరీ అధికారి రామచంద్రరావు



**పత్తికొండ, నవంబరు 9, ప్రభాతవార్త :** పట్టణంలోని సబ్ ట్రెజరీని జిల్లా ట్రెజరీ అధికారి రామచంద్రరావు గురువారం సందర్శించారు. అనంతరం సబ్ ట్రెజరీ నందు ఏర్పాటు చేసిన సమావేశంలో ఫించన్ దారుల సమస్యలు వారి అధ్యక్షుడు టిఎండి ఉసేని వివరించారు. వాటిలో కొన్నింటిని స్థానికంగా పరిష్కారం చూపి మిగతా వాటిని జిల్లా స్థాయిలో అక్కడ కానీవి రాష్ట్రస్థాయిలో పరిష్కరించేటట్లు చూస్తామని జిల్లా ట్రెజరీ అధికారి రామచంద్రరావు తెలియజేశారు. ఈ సందర్భంగా ఏపిఎన్‌జిఓ తాలుక అధ్యక్షుడు సాయిబాబా, సెక్రటరీ సాయిబాబా, ఇతర సంఘం సభ్యులు పాల్గొని జిల్లా నుంచి వచ్చిన వారిని ఫించన్‌దారుల సంఘం వారు ఏపిఎన్‌జిఓ సంఘం ఆధ్వర్యంలో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఫించన్‌దారులు జయరాములు, ప్రతాప్, పెద్దయ్య తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యాంగం కల్పించిన హక్కులను సద్వినియోగం చేసుకోవాలి



**నందికొట్కూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:** ఆర్థికంగా సామాజికంగా రాజ్యాంగంలో కల్పించిన హక్కులను పూర్తిగా కులమతాలకు అతీతంగా న్యాయ సలహాలను, సహాయాన్ని పొంద వచ్చునని మండల లీగల్ సర్వీస్ కమిటీ చైర్మన్ మరియు సీనియర్ సివిల్ జడ్జి ఎం. ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో లీగల్ సర్వీస్ డే సంధర్భంగా విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతు ఆర్థిక స్తోమత లేని వారికి ఉచిత విద్య అభ్యసించడానికి విద్యాహక్కు ప్రభుత్వ సాయంతో విద్యను పొంద వచ్చునన్నారు. ప్రతి ఒక్కరు చట్టాలపై అవగాహన కలిగి వుండాలని, ర్యాగింగులకు పాల్పడే వారి పట్ల అప్రమత్తంగా ఉండాలని ర్యాగింగులకు, చెడు వ్యసనాలకు పాల్పడిన వారు భవిషత్తులో తీవ్ర ఇబ్బందులు పడుతారని, బాల్య వివాహాలను ప్రోత్సాహించరాదు, అలాగే వివాహం అయిన వారికి పౌష్టికాహారం తల్లికి శిశువుకు శిశు సంక్షేమ శాఖ అధ్వర్యంలో ఇవ్వడం జరుగుతుందని, ఏదైన రాజ్యాంగ బద్ధంగా పొందలేక పోతే న్యాయ సలహా, న్యాయ సేవలకు మండల లీగల్ సర్వీసు కమిటీకి తెలుప వచ్చునని ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ షేక్‌శావలి, లేబర్ ఆఫీసర్ వేంకటేశ్వర్లు, కళాశాల అధ్యాపకులు, సోషల్ వర్కర్ శోభారాణి, విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# రాష్ట్రానికి సిఎంగా మళ్లీ జగనే కావాలి

:- వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి



**తుగ్గలి, నవంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కులమతాలు పార్టీలకు అతీతంగా సంక్షేమ పథకాలు పారదర్శకంగా అమలు చేస్తున్నారని అందుకే మళ్లీ సిఎంగా జగనన్నే కావాలని వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రమైన తుగ్గలిలోని సచివాలయంలో మళ్లీ సిఎంగా జగనన్నే కావాలి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అలాగే దివంగత నేత రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం వైసిపి పార్టీ జెండాను మండల నాయకులతో కలిసి ఎగురవేశారు. ఈ సందర్భంగా వైసిపి సేవాదళ్ జిల్లా ప్రధాన కార్యదర్శి తుగ్గలి మోహన్‌రెడ్డి మాట్లాడుతూ సిఎం జగన్ ప్రజలకు అవినీతిలేని పాలన అందిస్తున్నారన్నారు. కరోనా కష్టకాలంలో కూడా అన్ని రాష్ట్రాల కన్నా మిన్నగా పాదయాత్రలో ఇచ్చిన మాటను తప్పకుండ అందరికి మేలు చేశారన్నారు. రాష్ట్రం ఇంకా అభివృద్ధి చెందాలంటే సంక్షేమ పథకాల ద్వారా ప్రజల కుటుంబాలు బాగుపడాలంటే మళ్లీ సిఎం జగనన్నే కావాలన్నారు. గతంలోలా మళ్లీ జన్మభూమి కమిటీలు ప్రజలను దోచుకుతినకుండ ఉండాలంటే రాబోయే ఎన్నికల్లో బూటకపు హామీలతో వస్తున్న చంద్రబాబును మాకు తెలుసు నిన్ను నమ్మం అని మా కష్టసుఖాల్లో మాకు అండగా నిలిచిన జగనన్నే మళ్లీ మాకు సిఎంగా కావాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల కన్వీనర్ జిట్టా నాగేష్, సచివాలయ మండల కన్వీనర్ హనుమంతు, తుగ్గలి శేఖర్‌రెడ్డి, వైస్ ఎంపిపి ఎర్రనాగప్ప, ఎంపిటిసి రాజు, సచివాలయ కన్వీనర్‌లు సత్యప్ప, వన్నూరు బి, రాతన మోహన్‌రెడ్డి, పత్తికొండ మార్కెట్‌యార్డు మాజీ వైస్ చైర్మన్ నాగభూషణంరెడ్డి, అట్లా బసిరెడ్డి, రామ చంద్రరెడ్డి, ముడియాల ఈశ్వర్‌రెడ్డి, రంగనాథ్‌రెడ్డి, ముక్కెళ్ల వెంకటేష్, లక్ష్మణస్వామి, విష్ణువర్ధన్‌రెడ్డి, రామాంజనేయులు, రంజాన్‌లతో పాటు మరింతమంది వైసిపి నాయకులు, వాలంటరీలు పాల్గొన్నారు.

# సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలి

:- సర్వసభ్య సమావేశానికి పలు శాఖల గైర్హాజరుపై సభ్యులు ఆగ్రహం



**దేవనకొండ, నవంబరు 9, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలు పరిష్కరించే దిశగా అధికారులు పనిచేయాలని ఎంపిపి లక్ష్మీదేవి సూచించారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో మండల సర్వసభ్య సమావేశం ఎంపిపి లక్ష్మీదేవి అధ్యక్షతన నిర్వహించారు. ప్రజా సమస్యలు పరిష్కారానికి నోచుకోనప్పుడు ప్రతి మూడు నెలలకు ఒకసారి మండల పరిషత్ కార్యాలయ సమావేశ భవనంలో జరిగే సర్వసభ్య సమావేశం ఎందుకని ఎంపిటిసి సభ్యులు తపాల శ్రీనివాసులు, తిమ్మప్ప, వెలమకూరు సర్పంచ్ భాస్కర్‌లు ప్రశ్నించారు. సమస్యలకు సమాధానం చెప్పాల్సిన రెవెన్యూ అధికారులు హాజరు కాకపోవడం హాస్యాస్పదమన్నారు. సర్వసభ్య సమావేశాలకు దుమ్మా కొడుతున్న అధికారులు హాజరు అయ్యేలా చర్యలు తీసుకోవాలని ఎంపిడిఓను కోరారు. అందుకు ఎంపిడిఓ గౌరీదేవి మాట్లాడుతూ వచ్చే సమావేశాలకు హాజరయ్యేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ మురళీ విజయ్ మాట్లాడుతూ జలజీవన్ మిషన్ కింద 20గ్రామాల్లో ఇంటింటికి కుళాయిల పథకం ద్వారా తాగునీటినందిస్తున్నామన్నారు. గ్రామాల్లో మంచినీటి ఎద్దడి తలెత్తకుండ చర్యలు తీసుకుంటామన్నారు. మండల వ్యవసాయాధికారి సురేష్‌బాబు మాట్లాడుతూ ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ కింద 74వేల ఎకరాల్లో రైతులు పంటలు సాగు చేశారని తీవ్ర వర్షాభావంతో కరువు నెలకొన్న పరిస్థితులు ఉండడంతో ప్రభుత్వం కరువు మండలంగా ప్రకటించిందన్నారు. కరువు నివేదికలను కూడా ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపేయమన్నారు. రబీసీజన్‌లో హంద్రీనీవా కాలువల కింద రైతులు పంటలు పంటలు సాగు చేసుకోవద్దని సూచించారు. ఇరిగేషన్ ఏఈ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ హంద్రీనీవా ద్వారా డిసెంబరు నెల ఆఖరి వరకు మాత్రమే నీరు విడుదల ఉంటుందని దీనిని రైతులు దృష్టిలో పెట్టుకోవాలన్నారు. ప్రజా ప్రతినిధులు కూడా ఈ విషయాన్ని రైతులకు తెలపాలన్నారు. ఈ సమావేశంలో పాల్గొన్న వివిధ శాఖల అధికారులు తమ శాఖాపరమైన అభివృద్ధి పనులు, పనితీరును వివరించారు. ఈ సమావేశంలో వైస్ ఎంపిపిలు అశోక్, మాదక్క, ఈఓపిఆర్ అండ్ ఆర్‌డి సూర్యనారాయణ, ఏపిఓ కృష్ణమూర్తి, ఏపిఎం రమేష్, హౌసింగ్ ఏఈ ఆదినారాయణ, సిహెచ్ఓ భాగ్యలక్ష్మి, ఎంఈఓ తిమ్మారెడ్డి, ఎంపిటిసిలు తిమ్మప్ప, శ్రీనివాసులు, లక్ష్మీదేవి, ఉషారాణి, రంగమ్మ, రూపమ్మ, సర్పంచ్‌లు పద్మావతి, రంగస్వామి, సూర్యప్రకాష్, భాగ్యమ్మ, భాస్కర్, మహేశ్వర్‌రెడ్డి, శివరామప్ప, శేషయన్నిరెడ్డి, హనుమంతు, పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

**మండల సర్వసభ్య సమావేశాన్ని అడ్డుకున్న సిపిఎం నాయకులు :-** హంద్రీనీవా కాలువ ద్వారా మండలంలోని చెరువులన్నింటికీ నీరు నింపాలని, గుండ్లకొండ, హంద్రీనీవా వద్ద స్లూయిజ్ ఏర్పాటు చేసి గుండ్లకొండ నుండి పి కోటకొండ మాచవరం గ్రామాల వరకు రైతులకు సాగునీరు, చెరువులకు నీటి మళ్లింపు చేయాలని డిమాండ్ చేస్తూ మండల సర్వసభ్య సమావేశాన్ని సిపిఎం జిల్లా ప్రధాన కార్యదర్శి గౌస్ దేశాయ్, రైతు సంఘం జిల్లా అధ్యక్షులు వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శి నారాయణ, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు వీరశేఖర్‌లు అడ్డుకున్నారు. మండల సర్వసభ్య సమావేశంలో రైతాంగ సమస్యలు, హంద్రీనీవా ద్వారా ప్రతి ఎకరాకు సాగునీరు అందించేలా తీర్మాణం చేయాలని పట్టుపడడంతో ఎంపిపి లక్ష్మీదేవి, ఎంపిడిఓ గౌరీదేవిలు మాట్లాడుతూ సర్వసభ్య సమావేశంలో తీర్మాణం చేస్తామని హామీ ఇచ్చారు. దీంతో ఆందోళన విరమింపచేశారు. ఈ కార్యక్రమంలో రైతుసంఘం వ్యవసాయ కార్మిక సంఘం నాయకులు సూరి, యూసుఫ్‌భాష, అశోక్, మహబూబ్ భాషా, శ్రీనివాసులు, సుంకన్న, లక్ష్మారెడ్డి, దస్తగిరి, సుధాకర్, మార్కండేయులు, గుడిమిరాళ్ల, బంటుపల్లి, గుండ్లకొండ రైతులు పాల్గొన్నారు.

# రాబోవు సార్వత్రిక ఎన్నికలకు సన్నద్ధం కావాలి

-పార్టీ కార్యకర్తల సమావేశంలో రాష్ట్ర అధ్యక్షులు హాఫీజ్ అత్తావుల్లా ఖాన్ పిలుపు



**కర్నూలు న్యూసిటి, నవంబరు 9, ప్రభాతవార్త:** స్థానిక నగరంలో బిస్మిల్లా ఫంక్షన్‌హాల్‌లో బుధవారం సాయంత్రం నిర్వహించిన కర్నూలు నియోజకవర్గ పార్టీ కార్యకర్తల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న రాష్ట్ర అధ్యక్షులు హాఫీజ్ అత్తావుల్లా ఖాన్ మాట్లాడుతూ దేశంలో మత విద్వేశాలు రెచ్చగొడుతూ రాజ్యాంగానికి తూట్లుపొడుతూ బిజెపి మతరాజ్యాన్ని స్థాపించే యత్నం చేస్తుందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికలు మతసామరస్యాన్ని లౌకిక ప్రజాస్వామ్యాన్ని రాజ్యాంగాన్ని రక్షించేందుకు అత్యంత కీలకమన్నారు. దేశహితం కొరకు ఎస్ డి పి ఐ గెలుపే లక్ష్యంగా కార్యకర్తలు కృషిచేయాలన్నారు. అనంతరం నంద్యాల ఉపాధ్యక్షులు లింకన్‌రాజు మాట్లాడుతూ ఎస్సీ, బిసి, ఎస్టీ, మైనార్టీ సంక్షేమ అభివృద్ధి కొరకు పాటుపడే ఎస్‌డిపిఐ కొరకు ప్రజలు కలిసి రావాలన్నారు. అనంతరం ఎస్‌డిపిఐ రాష్ట్రకార్యవర్గ సభ్యులు జహింగీర్ అహమ్మద్ మాట్లాడుతూ రాబోవు ఎన్నికల్లో పోటీచేసేందుకు ఎస్‌డిపిఐ సన్నద్ధం అవుతుందన్నారు. అనంతరం ఎస్‌డిపిఐ కర్నూలు జిల్లా కార్యదర్శి అమీర్ మావియా మాట్లాడుతూ బూత్ స్థాయి కమిటీ తమ తమ కార్యచరణలో నిమగ్నం కావాలన్నారు. ఈకార్యక్రమంలో పార్టీ కార్యకర్తలు, నాయకులు పాల్గొన్నారు.

# రామాపురం గ్రామ సర్పంచ్‌గా బందెల సువార్తమ్మ నియామకం



**అవుకు, నవంబర్9, ప్రభాతవార్త:** అవుకు మండలంలోని రామాపురం గ్రామ నూతన సర్పంచ్‌గా బందెల సువార్తమ్మను గురువారం ఎంపిడివో వెంకటేశ్వరరెడ్డి నియమించారు. రామాపురం గ్రామ సర్పంచ్ మంచాల చౌడమ్మ అనారోగ్య కారణాల వల్ల డీపీవోను సంప్రదించి లెటర్ ఇవ్వడం జరిగిందని డీపీవో ఉత్తర్వుల మేరకు ఉపసర్పంచ్‌గా ఉన్న బందెల సువార్తమ్మను సర్పంచ్‌గా నియమించడం జరిగిందని ఎంపిడివో వెంకటేశ్వరరెడ్డి తెలియజేశారు. అలాగే సువార్తమ్మకు చెక్కు అథారిటీ ఇస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. ఈ సందర్భంగా రామాపురం గ్రామ సర్పంచ్ సువార్తమ్మ మాట్లాడుతూ బనగానపల్లె నియోజకవర్గ శాసనసభ్యులు కాటసాని రామిరెడ్డికి మరియు అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలకు ఆమె కృతజ్ఞతలు తెలిపారు. అలాగే గ్రామాభివృద్ధికి కృషి చేస్తానని గ్రామంలోని సమస్యలను పరిష్కరించే దిశగా పనిచేస్తానని ఆమె తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ సెక్రటరీ సుధాకర్, రామాపురం వైసీపీ నాయకులు, గ్రామపెద్దలు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

# 'జగనన్న వస్తేనే అందరికీ సంక్షేమ పథకాలు - అంబటి'



**కొలిమిగుండ్ల, నవంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్రంలో వచ్చే ఎన్నికల్లో మళ్లీ జగనన్న అధికారం చేపడితేనే అన్ని వర్గాలకు సంక్షేమ పథకాలు అందుతాయని వైసీపీ కొలిమిగుండ్ల మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి పేర్కొన్నారు. గురువారం మండలకేంద్రమైన కొలిమిగుండ్లలోని సచివాలయం-1 పరిధిలో అంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలి(వై ఎపి నీడ్స్ జగన్) కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ జెండాను ఆవిష్కరించి, సచివాలయం-1 పరిధిలో లబ్దిదారుల జాబితాను ప్రదర్శించారు. కొలిమిగుండ్ల సచివాలయం-1 పరిధిలో సుమారు రూ. 19.54కోట్లు వివిధ పథకాల రూపంలో లబ్దిదారుల ఖాతాలకు చేరినట్లు మండల కన్వీనర్ అంబటి గుర్విరెడ్డి తెలిపారు. తిరిగి వైసీపీ ప్రభుత్వం అధికారం చేపట్టి జగనన్న ముఖ్యమంత్రి అయితేనే ఈ సంక్షేమ పథకాలు కొనసాగుతాయని గుర్విరెడ్డి వివరించారు. ఈ కార్యక్రమంలో జెసిఎస్ మండల కన్వీనర్ మొలక రాజారెడ్డి, వైసీపీ నాయకులుఏ బీగాల వెంకటసుబ్బయ్య, పేరం సూర్యనారాయణరెడ్డి, ఉలువల నరసింహుడు, ఎంకె నాయుడు, మాజీ ఎంపిపి జయరామక్రిష్ణ, బత్తుల మల్లేష్, కొలిమిగుండ్ల సర్పంచ్ శివ, పంచాయతీ కార్యదర్శి బాస్కరరావు, వెంకటేశ్వరరెడ్డి, గ్రామ సచివాలయ ఉద్యోగులు, గ్రామ వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# వాటర్ ట్యాంక్ నిర్మాణానికి భూమిపూజ చేసిన వైసీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి



**బనగానపల్లె, నవంబర్9, ప్రభాతవార్త:** బనగానపల్లె మండలంలోని పలుకూరు గ్రామంలో నూతనంగా ఏర్పాటుచేయబోయే 2లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌కు నిర్మాణానికి వైఎస్సార్‌సీపీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుండం శేషిరెడ్డి, వైసీపీ జిల్లా యువజన విభాగం అధ్యక్షులు గుండం నాగేశ్వరరెడ్డి, ఆర్‌డబ్ల్యూఎస్ డీఈ ఉమాకాంత్‌రెడ్డి, ఏఈ సాయికృష్ణలు గురువారం భూమిపూజ చేశారు. ఈ సందర్భంగా గుండం శేషిరెడ్డి, గుండం నాగేశ్వరరెడ్డిలు మాట్లాడుతూ పలుకూరు గ్రామంలో ఎస్సీ కాలనీలోని చర్చి దగ్గర సుమారు రూ. 90లక్షలతో నూతనంగా 2లక్షల లీటర్ల సామర్థ్యం గల వాటర్ ట్యాంక్‌ను ఏర్పాటు చేయడంతోపాటు ఎస్సీ కాలనీలో ఇంటింటికి మంచి నీటి కుళాయిల ఏర్పాటు చేయడం జరుగుతుందని వారు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు మండ్ల భూపాల్‌రెడ్డి, ఖాతా రామసుబ్బారెడ్డి, సర్పంచ్ కోనేటి సుమలత, బాలుడు, రామాంజనేయులు, చౌడం శ్రీనివాసులు, వలెపు రాముడు, కొట్టాల బ్రదర్స్, వెంకటేశ్వర్లు, మురళీ, ధర్మ, కాలయ్య, బలరామ్, ప్రసాద్, సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

# 2024లో ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే సిఎం..



**ఆస్పరి, నవంబరు 9, ప్రభాతవార్త :** రాష్ట్ర భవిష్యత్తు కోసం ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రి చేసుకోవాల్సిన భాధ్యత మనందరికి ఉందని సొసైటీ చైర్మన్ గోవర్ధన్, కెడిసిసి జిల్లా డైరెక్టర్ మూలింటి రాఘవేంద్ర, ఎంపిపి సుంకర ఉమాదేవి భర్త రామాంజనేయులు, జెసిఎస్ కన్వీనర్ బసవరాజులు అన్నారు. గురువారం మండల కేంద్రమైన ఆస్పరిలో సచివాలయం-1లో ఆంధ్రప్రదేశ్‌కు మళ్లీ జగనే ఎందుకు సిఎం కావాలి అనే కార్యక్రమంలో భాగంగా సంక్షేమ పథకాల సమాచార బోర్డును సర్పంచ్ మూలింటి రాధమ్మ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మండల ఈఓఆర్‌డి సూర్య నరసింహారెడ్డి, రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి హయాంలో ఎంతమందికి లబ్దిచెందిందో సంక్షేమ సమాచార బోర్డులో ఉన్న రూ. 23,98,74,590 కోట్ల వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలోనే ఎక్కడా లేని విధంగా సచివాలయ వ్యవస్థను తీసుకొచ్చి ఇంటి వద్దకే పరిపాలన అందిస్తున్న ఏకైక ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. నాలుగున్నరేళ్లలో చేపట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాల గురించి వివరించారు. 2024లో మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డిని సిఎంగా చేసుకునే భాధ్యత ప్రతిఒక్కరిపై ఉందన్నారు. టిడిపి చేస్తున్న అసత్య ప్రచారాలను మనమందరం కలిసి తిప్పి కొట్టాలన్నారు. రాష్ట్రానికి మళ్లీ జగనే సిఎం ఎందుకు కావాలనే కార్యక్రమానికి ఆస్పరిలో శ్రీకారం చుట్టామన్నారు. అలాగే ప్రతిగ్రామ పంచాయతీలో ఈ కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమానికి ప్రతి శాఖ అధికారి పాల్గొనాలన్నారు. అనంతరం సచివాలయం నుండి నాయకులు ర్యాలీగా తరలివెళ్లి స్థానిక బస్టాండ్ ఆవరణలో వైసిపి జెండాను మండల కన్వీనర్ పెద్దయ్య ఆధ్వర్యంలో జెండావిష్కరణ చేశారు. ఆ తర్వాత గ్రామంలో ఇంటింటికి వెళ్లి బుక్‌లెట్‌ను అందించి లబ్దిదారులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసిలు ప్రకాష్ యాదవ్, తిమ్మప్ప, ఉపసర్పంచ్ వెంకటేశ్వరమ్మ, వైసిపి నాయకులు నాయుడు, ఎంపిడిఓ రాణెమ్మ, ఎంఈఓ రాజేంద్రప్రసాద్, ఐసిడిఎస్ సూపర్‌వైజర్, వెలుగు సిసిలు, సచివాలయ కన్వినర్లు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీనివాసాచారి మృతికి కాటసాని తిరుపాల్‌రెడ్డి సంతాపం



**బనగానపల్లె, నవంబర్9, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని జమ్మిరెడ్డి కాలనీకి చెందిన వైసీపీ కార్యకర్త శ్రీనివాసాచారి(58) అకస్మాత్తుగా గుండెపోటుతో మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న అవుకు మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డి ఆయన స్వగృహానికి వెళ్లి శ్రీనివాసాచారి భౌతికకాయానికి పూలమాలలువేసి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేసి మనోధైర్యం కల్పించారు. ఈ సందర్భంగా కాటసాని తిరుపాల్‌రెడ్డి మాట్లాడుతూ శ్రీనివాసాచారి మొదటి నుంచి కాటసాని కుటుంబానికి అనుచరుడిగా ఉన్నాడని తెలిపారు. మా చిన్నాన్న అయిన కీ.శే.లు కాటసాని శివారెడ్డి వద్ద కొన్ని సంవత్సరాల నుంచి నమ్మకంగా ఉండేవాడని, కాటసాని కుటుంబానికి ముఖ్యుడని ఆయన గుర్తుచేశారు. శ్రీనివాసాచారి మృతి వైసీపీ పార్టీకి తీరని లోటని ఆయన అన్నారు. ఆయన వెంట వెంకటసుబ్బయ్య, వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేటి నుండి ప్రభుత్వ పథకాలు ప్రదర్శన బోర్డులు ఏర్పాటు

**మద్దికెర, నవంబరు 9, ప్రభాతవార్త :** మండలంలో అన్ని గ్రామ సచివాలయాల్లో సంక్షేమ పథకాల ప్రదర్శన బోర్డులు, సంక్షేమ పథకాల ప్రయోజనాలు, అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తున్నట్లు ఎంపిడిఓ నరసింహమూర్తి తెలిపారు. ఈ సందర్భంగా గురువారం ఆయన మాట్లాడుతూ పథకాల అమలు అవగాహన కార్యక్రమాలకు మండల నోడల్ ఆఫీసర్‌గా ఈఓఆర్‌డి మద్దిలేటి స్వామిని నియమించడం జరిగింది. ప్రభుత్వ పథకాలు, సంక్షేమం సద్వినియోగం గురించి నేడు సచివాలయం-2 నందు మద్యాహ్నం 3గంటలకు క్యాంపు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14, 15, 23వ తేదీల్లో మండల కేంద్రంలోని 3, 4, 1సచివాలయాల్లో నిర్వహిస్తామన్నారు. 16న పెరవలి, 17న బసినేపల్లి, 20న బురుజుల, 21న హంప, 22న అగ్రహారంలో ప్రభుత్వ పథకాలు సద్వినియోగం గురించి ఆయా గ్రామాల్లో మద్యాహ్నం 3గంటలకు నిర్వహించనున్నట్లు తెలిపారు.

# సిసిరోడ్డు వేయాలి




**హొళగుంద, నవంబరు 9, ప్రభాతవార్త :** దేవరగట్టు నుండి కింద 1కి.మీ సిసి రోడ్డు వేయాలని నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్‌ను కోరారు. గురువారం నెరణికి, నెరణికి తాండ, కొత్తపేట గ్రామాల ప్రజలు జిల్లా కలెక్టర్ సృజనను కలిసి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భక్తులు కొండపైకి వెళ్లేటప్పుడు కింద పడుతున్నారని భక్తుల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని సిసి రోడ్డ వేయాలని వారు కోరారు.

# రాష్ట్రానికి సీఎంగా మరోసారి జగనన్నే కావాలి

– సంక్షేమం, పరిపాలనాదక్షతకు దిక్సూచీగా మారిన జగనన్న



**ఆదోనిటౌన్, నవంబర్09, ప్రభాతవార్త;** సంక్షేమం, పరిపాలనాదక్షత, జీడీపీ రేటింగ్‌లో రాష్ట్రానికి మొదటిస్థానం సంపాదించడంలో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేసిన కృషి ఎనలేనిదని ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి తనయుడు, యువనేత జయమనోజ్‌రెడ్డి, వైసీపీ జిల్లా నాయకులు వెల్లాల మధుసూదనశర్మ అన్నారు. ఈ మేరకు గురువారం పట్టణంలోని 10వ వార్డు సచివాలయంలో ఆంధ్రప్రదేశ్‌కు ఎందుకు కావాలి (వై ఏపీ నీడ్స్ జగన్) అనే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యువనేత జయమనోజ్‌రెడ్డి, జిల్లా నాయకులు వెల్లాల మధుసూదనశర్మ మాట్లాడుతూ జగనన్న అమలు చేస్తున్న నాడు-నేడు పథకాన్ని తెలంగాణ ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకుందన్నారు. జగనన్న దిశ చట్టాన్ని మహారాష్ట్ర ప్రభుత్వం స్ఫూర్తిగా తీసుకొని శక్తి అనే చట్టాన్ని తీసుకురావడం జరిగిందన్నారు. జగనన్న ఇంటింటికి రేషన్ డోర్ డెలివరీని ఆమ్ ఆద్మి పార్టీ పంజాబ్, కేరళ, పశ్చిమబెంగాల్ రాష్ట్రాల ప్రభుత్వాలు అమలు చేస్తున్నాయన్నారు. జగనన్న వలంటీర్, గ్రామ, వార్డు సచివాలయాల వ్యవస్థని కేరళ ప్రభుత్వం అమలు చేయడం గర్వించదగ్గ విషయమన్నారు. జగనన్న అమ్మ ఒడిని స్ఫూర్తిగా తమిళనాడు ప్రభుత్వం ఆ రాష్ట్రంలో అమలు చేయడం సంతోషంగా ఉందన్నారు. జగనన్న చేసిన రైతు భరోసా కేంద్రాల తరహాలోనే కేరళలో ఆ ప్రభుత్వం ఈ విధానాలను అమలుపరిచేందుకు సిద్ధమవుతోందన్నారు. ఆర్‌బీకేల పనితీరుపై అధ్యయనం చేస్తోందని, ఆ రాష్ట్ర వ్యవసాయశాఖ మంత్రి ఆధ్వర్యంలో కమిటీని ఏర్పాటు చేసి పరిశీలన చేస్తోందన్నారు. రాష్ట్రానికి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఎందుకు కావాలంటే సంక్షేమ పథకాలు, అభివృద్ధి ప్రజల ముంగిటకే విద్య, వైద్యం, ఆరోగ్యం అందించేందుకేనని ఈ సందర్భంగా జయమనోజ్‌రెడ్డి తెలియజేశారు. అంతకముందు సచివాలయం వద్ద జెండా ఆవిష్కరణ చేశారు. ఈ కార్యక్రమంలో జేసీఎస్ కన్వీనర్ మధుసూదన్శర్మ, మున్సిపల్ చైర్‌పర్సన్ బోయశాంత, పట్టణాధ్యక్షుడు దేవా, కౌన్సిలర్లు మహ్మద్‌స్వామి, మలేకర్ గోవిందు, ఇక్బాల్, కమిషనర్ రఘునాథ్‌రెడ్డి, అసిస్టెంట్ కమిషనర్ అనుపమ, వైస్ చైర్మన్‌లు గౌస్, నరసింహులు, సన్ని, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

## ఎబియం పాలెంలో పల్లెకు పోదాం



**నందికొట్కూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు పట్టణంలోని ఎబియం పాలెం సచివాలయ పరిధిలో పల్లెకు పోదాం కార్యక్రమం నిర్వహించారు. గురువారం జరిగిన ఈ కార్య క్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతు రాష్ట్ర ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు పల్లెకు పోదాం ద్వారా ప్రజల నుండి సమస్యలు తెలుసుకొని వెంటనే పరిష్కారం చేయడం అలాగే చేసిన పథకాల గురించి చర్చించడం జరుగుతుందని వైకాపా నాయకులు దీనిని విజయవంతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ షేక్ రాహహాత్, అధ్యక్షులు శేక్ మన్సూర్, మున్సిపల్ వైస్ చైర్మన్ ప్రశాంతి, జేఎస్‌సి కన్వీనర్ అబూబక్కర్, 1వ వార్డు కౌన్సిలర్ కాటేపోగు చిన్నరాజు, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్స్ సులోచన, మొల్ల ఉస్మాన్‌బేగ్, కో-ఆప్షన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి



**కల్లూరు, నవంబరు 9, ప్రభాతవార్త :** మండల పరిధిలోని పెద్దటేకూరు గ్రామ ఫ్లైఓవర్ ఎండింగ్ నందు రోడ్డు ప్రమాదంలో ఒక వ్యక్తి మరణించినట్లు ఉలిందకొండ ఎస్ఐ నల్లప్ప తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల మేరకు దినచర్యలో భాగంగా కల్లూరు మండలం బస్తీపాడు గ్రామానికి చెందిన షేక్ జాకీర్ హుస్సేన్(38)అనే వ్యక్తి తన ద్విచక్ర వాహనం నందు కర్నూలు నగరంలోని ఆరాధన టైలరింగ్ షాప్‌లో టైలరింగ్ పనిచేస్తూ సాయంత్రం ఇంటికి తిరిగి వచ్చేవాడు అందులో భాగంగా బుధవారం టైలర్ పని కోసం తన బావమరిది మాసూం భాషతో కలిసి కర్నూలుకి వెళ్లి టైలరింగ్ పని ముగించుకుని తన స్వగ్రామానికి సాయంత్రం వెళ్తుండగా మార్గమధ్యలో పెద్దటేకూరు ఫ్లైఓవర్ బ్రిడ్జి ముగింపు దగ్గర శునకం అడ్డు రావడంతో ద్విచక్ర వాహనాన్ని అదుపు చేసుకోలేక ఇద్దరు కిందపడగా జాకీర్ హుస్సేన్ తలకు ఎడమకాలు విరిగి బలమైన రక్తగాయం కావడంతో చికిత్స నిమిత్తం 108సర్వీస్ ద్వారా కర్నూలు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించగా అదేరోజు రాత్రి 11గంటల సమయంలో చికిత్స పొందుతూ కోలుకోలేక జాకీర్ హుస్సేన్ చనిపోయాడు. తన బామ్మర్ది మాసూం భాష ఉలిందకొండ పోలీస్‌స్టేషన్‌లో ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ నల్లన్న తెలిపారు.

## చంద్రబాబుతోనే అభివృద్ధి సాధ్యం



**పెద్దకడబూరు, నవంబర్ 9, ప్రభాతవార్త:** వచ్చే ఎన్నికల్లో చంద్రబాబు ముఖ్యమంత్రి అయితేనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమవుతుందని టిడిపిని మరోసారి అధికారంలోకి తెచ్చుకోవాలి స్సిన బాధ్యత మనందరిపై ఉందని టిడిపి ఇంచార్జ్ తిక్కారెడ్డి అన్నారు. బాబు ష్యూరిటీ-భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా గురువారం మండల పరిధిలోని కంబదహాళు, జాలవాడి, కంబళదిన్నె గ్రామాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపికి ఒక్కఛాన్స్ ఇచ్చినందుకు రాష్ట్ర అభివృద్ధి వెనక్కిపోయిందని మరోసారి వైసిపి వస్తే రాష్ట్రం అధోగతి పాలవుతుందన్నారు. కనీసం రోడ్లుకూడా వేయలేని స్థితిలో ప్రభుత్వం ఉందని ఎంఎల్ఏ బాలనాగిరెడ్డి కూడా ప్రజా సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. తన అనుచరులు నీరు, ఇసుక, మద్యం అమ్ముకోవడానికే సరిపోయిందని ఎద్దేవా చేశారు. మూడుసార్లు ఎంఎల్ఏగా బాలనాగిరెడ్డిని గెలిపించినప్పుడు తనకు ఎందుకు ఒక్కసారి అవకాశం ఇవ్వరని ప్రశ్నించారు. చంద్రబాబు ఇచ్చే పథకాలతో అన్నివర్గాల వారికి న్యాయం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి, మండల కన్వీనర్ బసలదొడ్డి ఈరన్న, అడ్వకేట్ బాబురావు, నాయకులు మురళికృష్ణ, మల్లకల్ మునెప్ప, బోయ ముక్కన్న, మునిస్వామి, రంగన్న, భీమరాయుడు తదితరులు పాల్గొన్నారు.

## శ్రీశైలం మండలం బిజేపి నూతన కార్యవర్గం

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్09, ప్రభాతవార్త :** శ్రీశైలం మండలం బిజేపి నూతన కార్యవర్గం ఏను న్నోవడం జరిగిందని శ్రీశైలం మండలం బిజేపి ఆధ్యక్షులు మాయూలూరి వేంకటేశ్వర్లు తెలిపారు. ఏపి బిజేపి రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుపాటి పురందరేశ్వరి, నంద్యాల జిల్లా బిజేపి ఆధ్యక్షులు బైరెడ్డి శభరి, బిజేపి ఇంచార్జ్ పోతుగుంట రమేష్‌నాయుడుల ఆదేశాల మేరకు గురువారంనాడు శ్రీశైలంప్రాజెక్టు కాలనీలో గాయిత్రిమాత దేవాలయంలో నంద్యాల జిల్లా ప్రధానకార్యదర్శి మండ్ల గంగాదర్, మరియు అంతిరెడ్డి ఆరవిందరెడ్డిలు ఇరువురు గాయిత్రిమాత దేవాలయంలో పూజల అనంతరం కమిటిని ప్రకటించడం జరిగింది. నూతన కమిటిలో మండల ఉపాధ్యక్షులుగా సోమిశెట్టి మల్లికార్జున, ప్రదాన కార్యదర్శిగా గద్వాల కృష్ణామాచారి, సెక్రటరి టాడి సాయికిరణ్, కోశాధికారిగా అలటారాజుస్వామి, కార్యవర్గ సభ్యులను ఏను న్నోవడం జరిగిందని పేర్కన్నారు.

## శ్రీ రాఘవేంద్రస్వామి సన్నిధిలో జిల్లాజడ్జి



**మంత్రాలయం, నవంబర్ 9, ప్రభాతవార్త:** ప్రసిద్ద పుణ్యక్షేత్రమైన మంత్రాలయం శ్రీ రాఘవేంద్రస్వామి దర్శనార్థమై జిల్లాజడ్జి శ్రీనివాసరావు కుటుంబ సమేతంగా గురువారం మంత్రాలయం విచ్చేశారు. వీరికి శ్రీమఠం అధికారులు సాంప్రదాయబ ద్ధంగా స్వాగతం పలికారు. శ్రీమఠం ఆనవాయితీ ప్రకారం ముందుగా గ్రామదేవత మం చాలమ్మను దర్శించుకొని మంగళ హారతులిచ్చారు. అనంతరం శ్రీ రాఘవేంద్ర స్వామి మూల బృందావనాన్ని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. శ్రీమఠం ప్రాకారంలో తిరుగుతూ మొక్కులు తీర్చుకున్నారు. వీరికి శ్రీమఠం పీఠాధిపతి శ్రీ సుబుదేంద్రతీర్థులు శ్రీ రాఘవేంద్రస్వా మిమెమెంటో, ఫల, పుష్ప, మంత్రాక్షితలతో ఆశీర్వదించారు. వీరివెంట ఎస్ఐ వేణుగోపాల్‌రాజు తదితరులు ఉన్నారు.

## శ్రీశైలదేవస్థానం ఆగమ పాఠశాలకు వంట పాత్రలు విరాళం



**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్09, ప్రభాతవార్త**

శ్రీశైలదేవస్థానం ఆద్వార్యంలో నిర్వహిస్తున్న ఆగమ పాఠశాలకు గురువారంనాడు శ్రీశైల మల్లికార్జున భజన సంఘ్, యర్రంగలిగి, బళ్ళారి వారు వంటపాత్రలను విరాళంగా అందజేసారు. కాగా దాతలు ఈ పాత్రలను దేవస్థానం ఈఓ డి. పెద్దిరాజు సమక్షంలో ఆగమ పాఠశాల అధికారులకు అందజేసారు. ఈ సందర్భంగా దాతలు మాట్లడుతూ ఈ వంట పాత్రల విలువ మొత్తం రూ. లక్ష దాకా ఉంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏసి వెంకటేశ్, ఆలయ సహాయ కార్యనిర్వహణాదికారి మోహన్, పర్యవేక్షకులు పి. దేవిక తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు పేదలకు అందాలంటే జగనే సీఎం కావాలి



**బనగానపల్లె, నవంబర్9, ప్రభాతవార్త:** రాష్ట్రంలో పేదలకు సంక్షేమ పథకాలు పారదర్శకంగా అందాలంటే మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డే కావాలని వైసీపీ బనగానపల్లె మండల కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి, మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ, సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, జెడ్పీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మలు అన్నారు. గురువారం బనగానపల్లె పట్టణం గ్రామ పంచాయతీ కార్యాలయ ఆవరణంలో ఆంధ్రప్రదేశ్‌కు జగనే ఎందుకు కావాలనే కార్యక్రమంలో మండల పరిషత్ అధ్యక్షురాలు మానసవీణ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అనంతరం బనగానపల్లె పట్టణంలోని 1వ గ్రామ సచివాలయానికి అందిన ప్రభుత్వ సంక్షేమ పథకాల బోర్డును వారు ఆవిష్కరించారు. అనంతరం వైఎస్సార్‌సీపీ జెండాను బనగానపల్లె మండల వైఎస్సార్‌సీపీ కన్వీనర్ సన్నల జనార్ధన్‌రెడ్డి ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో బనగానపల్లె మండల ఎంపిడివో ఏ. శివరామయ్య, మండల జెడ్పీటీసీ సభ్యురాలు సుబ్బలక్ష్మమ్మ, యాగంటి ఆలయ చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, బనగానపల్లె గ్రామ పంచాయతీ సర్పంచ్ ఈసారి ఎల్లమ్మ, గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్, జిల్లా వైఎస్సార్‌సీపీ ప్రచార కార్యదర్శి సిద్దంరెడ్డి రామోహన్‌రెడ్డి, వైసీపీ మైనార్టీ నాయకులు అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, అత్తార్ జాహీద్ హుస్సేన్, క్రిష్ణగిరి సర్పంచ్ ఒంటెద్దు చెన్నపురెడ్డి, 6వ వార్డుమెంబర్ కుమ్మరి సురేష్, మాజీ ఎంపిటిసి ఈసారి ఎల్లయ్య, శ్రీనివాసులు, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు, గ్రామ సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, గృహసారథులు తదితరులు పాల్గొన్నారు.

## ఎలక్ట్రానిక్ యంత్రాల మాక్ పోలింగ్



**కర్నూలు అర్బన్, నవంబరు 9, ప్రభాతవార్తః** ఎలక్ట్రానిక్ మాక్ పోలింగ్ పారదర్శకత కొరకు అని కలెక్టరు, జిల్లా ఎన్నికల అధికారి డా. జి. సృజన ప పేర్కొన్నారు. గురువారం స్థానిక కలెక్టర్ ఈవిఎం గోడౌన్‌లోని మొదటి అంతస్థులో జరుగుతున్న మాక్‌పోల్ కార్యక్రమాన్ని రాజకీయ పార్టీల ప్రతినిధుల సమక్షంలో కలెక్టరు పరిశీలించారు. ఈసందర ్భంగా కలెక్టరు మాట్లాడుతూ ఎఫ్ఎల్‌సి ప్రక్రియ నిన్నటితో ముగిసిందన్నారు. గురువారం, శుక్రవారం మాక్‌పోలింగ్ ప్రక్రియలో ఈవిఎంల పనితీరు పరిశీలన ఉంటుందని ఇందులో పోల్‌చేసిన ఓట్లు నమోదు అవుతున్నాయా లేదా అని తదితర వివరాలను పరిశీలించడం జరుగుతుందన్నారు. సిసి కెమెరాల నిరంతర పర ్యవేక్షణ పకడ్బందిగా ఉండాలని ఈవిఎం మాక్‌పోల్ ప్రక్రియ జరిగే గోడౌన్‌లోకి ఎలాంటి సెల్‌ఫోన్లు, కెమెరాలకు అనుమతి లేదని తెలిపారు. ఈకార్యక్రమంలో ఈవిఎంల ఫస్ట్‌లెవల్ చెకప్ నోడల్ అధికారి, జిల్లా పంచాయితీ అధికారి నాగరాజనాయుడు ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ మురళీ తదితరులు పాల్గొన్నారు.

## న్యాయ సేవలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలి

– ఘనంగా జాతీయ న్యాయసేవా దినోత్సవ వేడుకలు

– చైర్మన్, జిల్లా 2వ అదనపు జిల్లా జడ్జి పి.జె.సుధ




**ఆదోనిలీగల్, నవంబర్09, ప్రభాతవార్త;** సమాజంలో ప్రపతిఒక్కరూ న్యాయసేవలను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా 2వ అదనపు జడ్జి, చైర్మన్ పి.జె.సుధ అన్నారు. గురువారం జాతీయ న్యాయసేవా దినోత్సవం సందర్భంగా ఆదోని జిల్లా కోర్టు ప్రాంగణంలో న్యాయసేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. పట్టణంలోని వివిధ ప్రాంతాలకు చెందిన ని అనార్గనైజ్డ్ సెక్టార్ వర్కర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా జడ్జి మాట్లాడారు. ఎస్సీ, ఎస్టీ వాళ్లు ఉచితంగా న్యాయ సహాయం పొందవచ్చన్నారు. రూ. 3 లక్షలు లోపు ఆదాయం ఉన్న స్త్రీలు, పిల్లలు ఉచితంగా న్యాయ సహాయం అందించబడుతుందన్నారు. ఇది వరకు కోర్టుకు రాని కేసులు కూడా ఓపెన్ చేసుకోవచ్చన్నారు. కేసుల పరిష్కారం కోసం న్యాయసేవలు అందించడానికి కోర్టులు ముందుంటాయన్నారు. పేద ప్రజలు ఉచిత న్యాయసేవలను పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో కోర్టు స్టాఫ్, న్యాయవాదులు లోకేష్, సి. ఆనంద్, రాజేంద్రప్రసాద్, విశ్వనాథ్, పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజంలో వృద్ధులు నిరుపేదలను ఆదుకునేందుకు ప్రతిఒక్కరు ముందకు రావాలి

–సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్ట్ డాక్టర్ శంకరశర్మ



**కర్నూలు, నవంబరు 9, ప్రభాతవార్తః** సమాజంలో నిరాదరణకు గురవుతున్న వృద్ధులు, నిరుపేదలను ఆదుకునేందుకు ప్రతిఒక్కరు సామాజిక సేవా దృక్పదంతో ముందుకు రావాల్సిన అవసరం ఉందని సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్టు డా. శంకర్‌శర్మ అన్నారు. కర్నూలు నగరంలోని బుధవారపేటలో ఉన్న ఆదరణ డే కేర్ సెంటర్‌లోని నిరాశ్రయులను సీనియర్ గ్యాస్ట్రోఎంటరాలజిస్టు డా. శంకర్‌శర్మ నిత్యావసర వస్తులను పంపిణీ చేశారు. ఈకార్యక్రమంలో ఆదరణ డేకేర్ సెంటర్ నిర్వాహకులు రంజీత్ తదితరులు పాల్గొన్నారు. ఈసందర ్భంగా సీనియర్ గ్యాస్ట్రోఎంట్రాలజిస్టు డా. శంకర్‌శర్మ మాట్లాడుతూ సమాజంలోని నిరుపేదలు, వృద్ధులు నిరాశ్రయులను ఆదుకునేందుకు ప్రతిఒక్కరు ముందుకు రావాలని కోరారు. సమాజంలో ముఖ్యంగా వృద్ధులకు సముచిత గౌరవం ఇవ్వాల్సి ఉందని చెప్పారు. నిరుపేదలను ఆదుకునేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటున్నప్పటికి ప్రభుత్వంతో పాటు సామాజిక సేవా దృక్పదం ఉన్నవారు నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకురావాలన్నారు. సమాజంలో పేదరికం శాశ్వతంగా దూరం చేయడం సాధ్యం కాకపోవచ్చు, కానీ ఉడతాభక్తిగా ఎంతో కొంతవారికి సేవాచేయాల్సిన అవసరం ఉందని ఆయన సూచించారు. ప్రతిఒక్కరు సొంతలాభాన్ని కొంత మానుకొని ఇతరులకు సేవ చేసేందుకు ముందుకు రావాలని అలాంటివారిని స్ఫూర్తిగా తీసుకొని మరికొంత మంది వృద్ధులు, నిరుపేదలను ఆదుకునేందుకు ముందుకు వచ్చే అవకాశం ఉందన్నారు. గతంలో కూడ ఆదరణ డే కేర్ సెంటర్‌తో పాటు పలు అనాథ వృద్ధాశ్రమాల్లో సేవా కార్యక్రమాలు నిర్వహించానని భవిష్యత్తులో కూడ తన సహకారం ఉంటుందని ఆయన తెలిపారు. ఆదరణ డేకే సెంటర్‌లోని వృద్ధులకు ఆరోగ్యసమస్యలు వస్తే సహాయం చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకుంటామన్నారు. ప్రతిఒక్కరు తమ సంపాదనతో ఎంతో కొంత భాగాన్ని సేవా కార్యక్రమాలకు వినియోగించాలని అప్పుడే దానికి సార్థకత ఉంటుందని సీనియర్ గ్యాస్ట్రో ఎంట్రాలజిస్టు డా. శంకర్‌శర్మ అన్నారు.

## రౌడిలకు అడ్డగా మారిన సబ్‌రిజిస్ట్రర్ కార్యాలయం

### కార్యాలయం బయట ఒకరిపై ఒకరు దాడులు

- సబ్ రిజిస్ట్రర్ అధికారి సుబ్రమణ్యం

పోలీసులకు ఫిర్యాదు చేసిన బాధితుడు



**ఆత్మకూరు నవంబర్9, ప్రభాతవార్త:** స్థిరాస్తులను భద్ర పర్చుకునేందుకు ప్రతి రోజు స్టాంప్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ ఆధ్వర్యంలో జరిగే లావాదేవీలపై గత మూడు రోజులకు ఒక్కసారి ఘర్షణలు మాటల యుద్దాలు ఒకరికి ఒకరు పరస్పరంగా కొట్టుకునే విదంగా ప్రవర్తిస్తున్నారు. గురువారం పట్టణంలోని ఆత్మకూరు సబ్ రిజిస్ట్రర్ కార్యాలయం ముందు రౌడిలకు అడ్డగా మారిందని చెప్పవచ్చు. నిత్యం ప్రజలతో రద్దీగా ఉండే రిజిస్ట్రేషన్ కార్యాలయంలో భద్రత కరవైందని చెప్పవచ్చు. పాములపాడు మండలానికి చెందిన కొందరు వ్యక్తులు దళితుల యువకుడైన రంగస్వామిపై దాడికి పాల్పడ్డారు. దాడిలో కుడి చేతికి బలమైన గాయం కావడంతో అక్కడిక్కడే కుప్పకూలి పోయాడు. మానవత్వం లేని మనుషుల మద్య తిరుగుతున్న మనుషులే ప్రాణాలు పోతున్న అందరు నిలచి చూస్తున్నారే తప్పా ఎందుకు మీరు ఘర్షణ పడుతున్నారని ప్రశ్నించే వారే లేరని రిజిస్ట్రేషన్ కార్యాలయంకు వచ్చే బాదితులు వాపోతున్నారు. తన తోటి సహాదరుడైన గాంది అనే వ్యక్తి వెంటనే ఆత్మకూరు ప్రభుత్వ వైద్యశాలకు తీసుకోని వచ్చి చికిత్స చేయించారు. ఈ విషయంపై స్థానిక పోలీసు స్టేషన్‌లో గాయలతో దెబ్బతిన రంగస్వామి పోలీసులకు ఫిర్యాదు చేయడం జరిగిందని బాధితుడు వాపోయాడు. ప్రతి రోజు ప్రభుత్వానికి ఆదాయ వనరులు సమకూర్చే విదంగా సబ్ రిజిస్ట్రర్ శాఖ సేవలు అందిస్తున్నారు. కార్యాలయం బయట రౌడిలకు అడ్డగా మారడంతో ఏ క్షణం ఎప్పుడు దాడులు జరుగుతాయో అని అక్కడికి వచ్చే రిజిస్ట్రేషన్ దారులు భయందోళనకు గురవుతున్నారు.

ఈ విషయంపై ఆత్మకూరు సబ్ రిజిస్ట్రేషన్ అధికారి సుబ్రమణ్యంను వివరణ కోరగా... కార్యాలయం బయట జరిగే లావదేవీల వ్యవహారాలు అధికారులకు ఎలాంటి సంబందం ఉండదని వివరించారు. రిజిస్ట్రేషన్ చేయించుకునే సమయంలో ఏవైన అభ్యంతరాలు ఉంటే రిజిస్ట్రేషన్ నిలపి వేయడం జరుగుతుందని తెలియజేశారు. గురువారం రిజిస్ట్రేషన్ కార్యాలయం ముందు జరిగిన సంఘటనపై అధికారులకు ఎలాంటి విషయం తెలియదని ప్రభాతవార్తతో తెలిపారు.

## రోడ్లు అధ్వానం.. ..ప్రయాణం నరకం



**నందవరం, నవంబరు 9, ప్రభాతవార్తః** మండల కేంద్రమైన నందవరం స్థానిక ఎస్సీ కాలనీ సమీపంలో మాచాపురం ఇబ్రహింపురం గ్రామాలకు వెళ్లె అర్అండ్‌బి రోడ్డు అధ్వాన్నంగా తయారయింది. ఆ రోడ్డు వెంటే వెళ్లె ప్రయాణికులకు ప్రయాణం నరకంగా మారింది. టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు మాధవరావు దేశాయ్ అన్నారు. ఎస్సీ కాలనీకి వెళ్తు ఆయన ద్విచక్రవా హనదారులు రాత్రి, పగలు తేడా లేకుండా ప్రమాదాలు జరుగుతుండడం పట్ల వాహనదా రులు అందోళన వ్యక్తం చేస్తున్నారు. అధికారులు ఇప్పటికైనా స్పందించి గ్రామాల్లోని రోడ్లను మర్మత్తులు చేసేలా చర్యలు తీసుకోవాలని ఆయన కోరారు.

## బూత్ లెవెల్ అధికారుల సమావేశం



**కర్నూలు రూరల్, నవంబరు 9, ప్రభాతవార్త**

జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు కర్నూలు అర్బన్ (కోడుమూరు నియోజకవర్గం) బూత్ లెవెల్ అధికారుల సమావేశం గురువారం స్టాంటనపురంలో సాయంత్రం 4గంటలకు శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర బిఈడి కాలేజీ నందు ఓటరు నమోదు అధికారి, ఆర్డీఓ హరిప్రసాద్, తహశీల్దార్ శివరాముడుల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సమావేశంలో డ్రాఫ్ట్ రోలు పరిశీలించి అందులో ఎవరైనా చనిపోయిన లేదా మైగ్రేట్ అయినా లేదా డబల్ ఎలెక్టార్ల ఉంటే వారిని తొలగించాలన్నారు. ఓటర్ల వివరాలు తప్పులుంటే సవరించాలన్నారు. నూతన ఓటర్లను నమోదు చేయాలని బిఎల్‌ఓలకు సూచించారు.

## అన్నివర్గాల ప్రజల సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యం



**మంత్రాలయం, నవంబర్ 9, ప్రభాతవార్త:** రాష్ట్రంలోని అన్నివర్గాల ప్రజల సంక్షేమమే సిఎం జగన్ లక్ష్యమని వైసిపి మండల కన్వీనర్ భీంరెడ్డి అన్నారు. గురువారం నియోజకవర్గకేంద్రమైన మంత్రాలయంలో ఇంఛార్జ్ విశ్వనాథ్‌రెడ్డితో కలిసి వై నీడ్స్ జగన్ అనే కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రభుత్వంప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలపై వాలంటీర్లు, గృహ కన్వీనర్లు ప్రతి ఇంటికి తిరిగి వివరాలు సేకరించాలన్నారు. అనంతరం వైసిపి జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ భీమయ్య, ఉప సర్పంచ్ పరమేష్, వైస్ ఎంపిపి రాఘవేంద్ర, మల్లికార్జున. ఎంపిటిసి వెంకటేష్‌శెట్టి పాల్గొన్నారు.

## శ్రీగిరిలో సాంస్కృతిక కార్యక్రమాలు

**శ్రీశైలంప్రాజెక్టు, నవంబర్09, ప్రభాతవార్త**

శ్రీశైలదేవస్థానం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ధర్మపథంలో భాగంగా(నిత్యకళారాధన కార్యక్రమంలో భాగంగా)గురువారంనాడు మేద ఎం. వ్యాకరణ మరియు వారి బృందం, బెంగళూరు, కర్ణాటక వారిచే సంప్రదాయ నృత్య కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఆలయ దక్షిణ మాడవీదిలోని నిత్యకళారాధన వేదిక వద్ద ఈ నృత్య కార్యక్రమం నిర్వహించబడింది. ఈ కార్యక్ర మంలో గిరిజాసుత తనయ, ఆనంద తాం డవం, శంకఅ శ్రీగిరి తదితర గీతాలకు విధుషి మేధ ఏం. వ్యాకరణ తదితరులు నృత్యప్రదర్శనను చేయడం జరిగింది. కాగా శ్రీస్వామి అమ్మవార్లకు ఆయా కైంకర్యాలన్ని పరిపూర్ణంగా జరగాలని మరియు ప్రాచీన సంప్రదాయ కళల పరిరక్షణలో భాగంగా ఈ ధర్మపథం కార్యక్రమాలు నిర్వహించబడుతున్నాయి.

## రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు విద్యార్థులు ఎంపిక

**తుగ్గలి, నవంబరు 9, ప్రభాతవార్త**

మండల కేంద్రమైన తుగ్గలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలకు ఎంపిక అవడం జరిగిందని ఆ పాఠశాల వ్యాయామ ఉపాధ్యాయుడు పాండురంగరాజు తెలిపారు. ఎంపికైన విద్యార్థులు వి అభిషేక్, మానస ఆత్మకూరులో జరిగే కోచింగ్ క్యాంప్‌లో పాల్గొని ఈ నెల 16నుండి 18వరకు కాకినాడలో జరుగు ఎస్‌జిఎఫ్ అండర్-17బాలబాలికల రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారన్నారు. అలాగే అండర్-14విభాగంలో చిత్తూరు జిల్లా లంగారుపాలెంలో జరిగే ఖోఖో క్రీడల్లో జి పవిత్ర పాల్గొంటారని తెలిపారు. రాష్ట్రస్థాయి ఖోఖో క్రీడలకు ఎంపికైన విద్యార్థులకు ఆ పాఠశాల హెచ్ఎం విజయలక్ష్మి, విద్యాకమిటీ చైర్మన్ మల్లికార్జునతో పాటు గ్రామపెద్దలు అభినందించారు.

